'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

# రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 RAJYA SAMSKARANA తెలుగు దినపత్రిక

www.rajyasamskarana.com

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 44 | సోమవారం | 28.9.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 44 | Monday | 28.9.2026 | Pages: 8 | Rate: 2



## సిగ్గూ.. ఎగ్గూ లేదు..

### మానం అభిమానం అంతకన్నా లేదు

**డ్రస్ మార్చినంత తేలిగ్గా పార్టీ మార్చేస్తున్నారు**

**పార్టీ మారడానికి డబ్బు, అధికారమే కారణమా?**

**బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపైనా ఏడీఆర్ రిపోర్ట్**

వివరాలు 6లో..

ఎన్నికల ముందు ఒక జెండా.. ఓటు అడిగేటప్పుడు ఒక సిద్ధాంతం.. గెలిచిన తర్వాత మరో జెండా.. మరో సిద్ధాంతం! ప్రజలు ఓటు వేసింది వ్యక్తికేనా? లేక ఆ అభ్యర్థి నిలిచిన పార్టీ గుర్తుకా? గెలిచిన వెంటనే రాజకీయ గమ్యం మార్చుకుంటే ఆ ఓటు విలువ ఏమవుతుంది? **2022** నుంచి **2026** మధ్య **111** మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలు మార్చారన్న ఏడీఆర్–నేషనల్ ఎలక్షన్ వాచ్ నివేదిక ఈ ప్రశ్నలను మరోసారి దేశం ముందుంచింది. వీరిలో **26** మంది లోక్‌సభ ఎంపీలు, **7** మంది రాజ్యసభ సభ్యులు, **78** మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. **17** రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ మార్పులు నమోదయ్యాయి. ఒకవైపు ప్రజల ముందుకు వెళ్లి ఒక పార్టీపై నమ్మకం కోరుతారు.. మరోవైపు గెలిచిన తర్వాత అదే ప్రజల తీర్పును పక్కనపెట్టి రాజకీయ కూటములు మార్చుకుంటారా? **111** మంది పార్టీలు మార్చితే.. ఆ **111** మందిని గెలిపించిన ఓటర్ల మాట ఎవరు వినాలి? బీజేపీలో **29** మంది చేరగా, ఎన్‌పీఎఫ్ (నాగా పీపుల్స్ ఫ్రంట్‌లోకి) **32** మంది చేరినట్టు లెక్కలు తేలాయి. అది ఎవరి వల్ల.. ఎందుచేత మారిందో ఈ లోకం మొత్తానికి తెలుసు. అందుకే ప్రతి కేసును ఒకే రకమైన ఫిరాయింపుగా చూడలేమని ఏడీఆర్ స్పష్టం చేసింది. అయినా అసలు ప్రశ్న మాత్రం తప్పదు. ప్రజా సేవ కోసం గెలిచారా? పదవి కోసం గెలిచారా? సిద్ధాంతం కోసం నిలిచారా? అధికార సమీకరణాల కోసం రంగు మార్చారా? పార్టీలు మారే హక్కు ఉండొచ్చు.. కానీ ఓటరు ఇచ్చిన తీర్పుపై జవాబుదారీతనం ఉండకూడదా? ఫిరాయింపులపై చట్టం ఉన్నా, నిర్ణయాలు ఆలస్యమైతే ఆ చట్టం ప్రయోజనం ఏమిటి? ప్రజాస్వామ్యంలో పార్టీ మార్పు సాధారణ రాజకీయ పరిణామమా.. లేక ఓటు వేసిన ప్రజల విశ్వాసానికి పరీక్షా? ఈ **111** మంది గణాంకాల వెనుక దాగిన అసలు రాజకీయ కథ ఇదే.

## తిరుమలకు నవరాత్రుల శోభ

### అక్టోబర్ 12 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల శ్రీవారి నవనవరాత్రి బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు ప్రారంభించింది. అక్టోబర్ 12 నుంచి 20 వరకు తొమ్మిది రోజుల పాటు స్వామివారి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. దసరా నవరాత్రుల సమయంలో అదనపు చాంద్రమాసం వచ్చిన సంవత్సరాల్లో ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. అక్టోబర్ 11న రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య అంకురార్పణతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. వాహన సేవలు సాధారణంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్నారు.



3లో..



## సీఎం సిరిసిల్ల టూర్..
## కేటీఆర్ ప్రశ్నల వర్షం

- **భూముల ఆరోపణలపై శ్వేతపత్రం ఇవ్వాలి**
- **ముఖ్యమంత్రి రేవంత్‌కు బహిరంగ లేఖ**

సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. లేఖలో అనేక ప్రశ్నలు సంధించారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమి పోయిందని, 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నామని సీఎం చేసిన వ్యాఖ్యలపై పూర్తి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ మండలం, ఏ గ్రామం, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, బాధ్యుల వివరాలు ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఆరోపణలు నిజమైతే ఆధారాలతో చూపించాలని, నిరూపించలేకపోతే సీఎం సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ అన్నారు. (**వివరాలు 2లో..**)

## దశాబ్దాల దరఖాస్తులకు మోక్షం

**వేగవంతంగా యూఎల్సీ భూ సమస్యలకు పరిష్కారం**

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత ఉన్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. గత ప్రభుత్వం 2016లోనే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ఉత్తర్వులు జారీ చేసినా వాటి అమలు జరగకపోవడంతో వేలాది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో భూములపై హక్కులు, విక్రయాలు, ఇతర లావాదేవీల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.




## బీజేపీ ఓటు చోర్

- **ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు**

బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని దేశం ఎదురుచూస్తోందని, ఆయన ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆదివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల ఎన్నికల ప్రక్రియపై చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలు దేశ రాజకీయాల్లో చర్చకు దారితీసిన నేపథ్యంలో ఉత్తమ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



2లో..

## బీఆర్ఎస్‌పై ప్రజల్లో అదే నమ్మకం.. అదే దీమా



**ఫస్ట్ ఆఫ్ డిజాస్టర్.. సెకండ్ ఆఫ్ దారుణం**

**గులాబీ పార్టీపై జనంలో అభిమానం తగ్గలేదన్న కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఫస్ట్ ఆఫ్ డిజాస్టర్.. సెకండ్ ఆఫ్ ఇంకా పెద్ద డిజాస్టర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డిని నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్టేనని విమర్శించారు. కరెంట్, నీళ్లు, ఉద్యోగాలు, శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 30 శాతం కమిషన్లతో రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశారని విమర్శించారు. (**వివరాలు 2లో..**)



5లో..

## ఓట్ చోరీ చేయాల్సిన అవసరం లేదు



2లో..

- **ఆరోపణలు కాదు.. రుజువులు చూపండి**
- **రాహుల్‌పై కిషన్ రెడ్డి, రామ్ మాధవ్ ఆగ్రహం**

కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిన ప్రతిసారీ ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందించడం అలవాటుగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. "మేం ఓట్లు దొంగిలించం.. ప్రజల హృదయాలు గెలుస్తాం" అని అన్నారు. ఎన్నికల సంఘం కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత లేదని, ఈవీఎంలు రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై వరుస ఆరోపణలు చేయడం రాజకీయంగా సరైన విధానం కాదని పేర్కొన్నారు.

## కొత్త బార్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

### 41 కొత్త లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణలో కొత్తగా 41 బార్లు, రెస్టారెంట్ బార్లకు లైసెన్సులు ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధిలో 14 బార్లు ఉండగా, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో మరో 27 బార్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు రుసుము రూ.లక్షగా నిర్ణయించారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. (**వివరాలు 2లో..**)



## సుప్రీంకోర్టుపైనే భారం..
## సీఈసీని తొలగించాల్సిందే!

» సుప్రీం కోర్టుకు చేరుతున్న వినతులు
» సుమోటోగా విచారణకు పెరుగుతున్న డిమాండ్లు
» దేశ అత్యున్నత న్యాయస్థానానికి రెండు వేల మంది లేఖ
» ఎన్నికల సంఘంపై పెరుగుతున్న అనుమానాలతో ఉత్కంఠ
» తొలగింపుపై రాజ్యాంగం ఏం చెబుతోందన్నదే అసలు ప్రశ్న
» ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనకు ఇదే సమయమంటున్న ప్రజానీకం

ఓటరు జాబితాపై ప్రశ్నలు.. సీఈసీపై ఆరోపణలు.. సుప్రీంకోర్టు వైపు దేశం! 2,000 మందికి పైగా పౌరుల లేఖతో ఎన్నికల వ్యవస్థపై కొత్త తుపాను మొదలైంది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ, ఈసీఐనెట్ నిర్వహణపై అనుమానాలు వ్యక్తం చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సుమోటోగా జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఇదే సమయంలో ఎన్నికల సంఘంలోనే ఇద్దరు కమిషనర్లు పలు నిర్ణయాలపై లిఖితపూర్వక అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న నివేదికలు రాజకీయ ప్రకంపనలు రేపుతున్నాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలన్న ప్రతిపక్ష డిమాండ్లు, దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు ఈ వివాదాన్ని మరింత ఉత్కంఠకు చేర్చాయి. కానీ అసలు ప్రశ్న ఒక్కటే.. సీఈసీని తొలగించడం అంత సులభమేనా? రాజ్యాంగం ఏం చెబుతోంది? మరోవైపు ఓటర్ల పేర్ల తొలగింపు, సాఫ్ట్‌వేర్ మార్పులు, అధికారాల కేంద్రీకరణపై వచ్చిన ఆరోపణల వెనుక నిజం ఎంత? కేంద్ర ప్రభుత్వం దీనిని ఎలా ఎదుర్కోనుంది? ఎన్నికల సంఘం స్వతంత్రతపై పెరుగుతున్న అనుమానాలు దేశ ప్రజాస్వామ్యాన్ని ఎటువైపు నడిపించనున్నాయి? ఆరోపణలు, అభ్యంతరాలు, రాజ్యాంగ రక్షణలు, న్యాయపోరాటం.. ఈ మొత్తం వ్యవహారంలో దాగి ఉన్న అసలు కథ ఏమిటి?



## 28 రోజుల దోపిడీకి చెక్

- **ఇక 30 రోజుల రీచార్జ్**
- **వినియోగదారులకు నెల ఊరట**

నెల అంటే 30 రోజులు.. కానీ మొబైల్ రీచార్జ్‌లో మాత్రం 28 రోజులు! ఈ లెక్కతో ఏళ్ల తరబడి ప్రీపెయిడ్ వినియోగదారుల జేబుకు పడుతున్న అదనపు భారం ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. నెలనెలా రీచార్జ్ చేస్తున్నామనుకున్నా.. ఏడాదికి 12 కాదు, దాదాపు 13 సార్లు రీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు? డేటా వాడని వ్యక్తి కూడా డేటాతో కూడిన ప్యాక్‌కే ఎందుకు డబ్బు చెల్లించాలి? కాల్స్, ఎస్ఎంఎస్ మాత్రమే అవసరమైన సామాన్యుడికి తన అవసరానికి తగ్గ ప్లాన్ ఎందుకు ఉండకూడదు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే దిశగా ట్రాయ్ కీలక అడుగు వేసింది. (**వివరాలు 3లో..**)



## ఎర్రగడ్డ డాక్టర్‌కు డిజిటల్ పోటు

**లాభాల మాయలో రూ.14.61 కోట్లు!**

ఒక్క ఫేస్‌బుక్ పరిచయం.. కొన్ని మధురమైన మాటలు.. ఆ తర్వాత భారీ లాభాల కల! షేర్ మార్కెట్‌లో కోట్లు సంపాదించొచ్చన్న మాయమాటలు నమ్మిన ఓ వైద్యుడికి చివరికి మిగిలింది నమ్మశక్యం కాని నష్టం. హైదరాబాద్ ఎర్రగడ్డకు చెందిన ఈ డాక్టర్ నకిలీ ట్రేడింగ్ యాప్ మాయలో చిక్కుకుని ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తొలుత పెట్టిన డబ్బుకు లాభాలు వస్తున్నట్లుగా చూపించారు. స్క్రీన్‌పై పెరుగుతున్న అంకెలు ఆశను పెంచాయి. ఆ ఆశే పెట్టుబడులను పెంచించింది. ఒకసారి కాదు.. పదేపదే డబ్బులు బదిలీ చేయించారు. అసలు లాభం ఎక్కడా లేదు.. కనిపించిన లాభాలన్నీ మోసగాళ్ల సృష్టే! చివరకు ఖాతాలోని కోట్ల రూపాయలు మాయమైన తర్వాత అసలు నాటకం బయటపడింది. (**వివరాలు 2లో..**)



2లో..

## దసరా, దీపావళి ధమాకా
## ఇక టీవీ కొనలేరు..

- **ఫ్రిజ్, వాషింగ్ మిషన్ మాట మర్చిపోండి**
- **ఏసీ గురించి అసలు ఆలోచించకండి**
- **పండుగ వేళ గృహపకరణాల ధరల షాక్**

దసరా.. దీపావళి అంటే కొత్త బట్టలు, కొత్త వస్తువులు, ఇంటికి కొత్త కళ. కానీ ఈసారి పండుగ కొనుగోళ్లకు ముందే ధరల మంట మొదలైంది. ఏసీ కొనాలన్నా.. టీవీ మార్చాలన్నా.. ఫ్రిజ్ తెచ్చుకోవాలన్నా.. వాషింగ్ మెషీన్ కొనాలన్నా సామాన్యుడి జేబుపై అదనపు భారం పడనుంది. అక్టోబర్ 1 నుంచి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ధరలు 5 నుంచి 8 శాతం వరకు పెరగనున్నాయి.

# దశాబ్దాల దరఖాస్తులకు మోక్షం

## వేగవంతంగా యూఎల్సీ భూ సమస్యలకు పరిష్కారం



దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత ఉన్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. గత ప్రభుత్వం 2016లోనే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ఉత్తర్వులు జారీ చేసినా వాటి అమలు జరగకపోవడంతో వేలాది దరఖాస్తులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో భూములపై హక్కులు, విక్రయాలు, ఇతర లావాదేవీల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**పాత దరఖాస్తులపై స్పష్టమైన ఆదేశాలు**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. గతంలో జారీ చేసిన జీవో 455, 456, 747, 92 కింద వచ్చిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం మెమో నంబర్ 48062/యూఎల్‌సీ/ఏ1/20261 జారీ చేసినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన కేసుల్లో అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేసి వెంటనే క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**భూ సమస్యలపై ముఖ్యమంత్రి హామీకి కార్యరూపం**

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు భూ సమస్యలను వేగంగా పరిష్కరించే చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. 22ఏ నిబంధనతో ముడిపడిన పది నుంచి పన్నెండు కీలక అంశాలను ప్రత్యేక విధానంలో పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు, జీవో 118కు అనుగుణంగా మెమో, జీవో 76కు అనుగుణంగా మరో మెమో జారీ చేసినట్లు తెలిపారు. 22ఏలో ఉన్నప్పటికీ జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, పురపాలక అనుమతులు ఉన్న ఇళ్లు, స్థలాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**మిగిలిన సమస్యలపైనా వేగవంతమైన చర్యలు**

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రతి భూ సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. పట్టణ భూ గరిష్ఠ పరిమితి చట్టం దరఖాస్తులపై తాజా ఉత్తర్వులు ఈ ప్రక్రియలో మరో కీలక ముందడుగుగా ప్రభుత్వం పేర్కొంది. మిగిలిన 22ఏ సమస్యలపైనా త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

# సీఎం సిరిసిల్ల టూర్, కేటీఆర్ ప్రశ్నల వర్షం

- భూముల ఆరోపణలపై శ్వేతపత్రం ఇవ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌కు బహిరంగ లేఖ



సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనకు ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. లేఖలో అనేక ప్రశ్నలు సంధించారు. సిరిసిల్లలో 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమి పోయిందని, 2,400 ఎకరాలు తిరిగి స్వాధీనం చేసుకున్నామని సీఎం చేసిన వ్యాఖ్యలపై పూర్తి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ మండలం, ఏ గ్రామం, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, బాధ్యుల వివరాలు ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఆరోపణలు నిజమైతే ఆధారాలతో చూపించాలని, నిరూపించలేకపోతే సీఎం సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ అన్నారు.

**నేతన్నలకు ఆర్డర్లు.. బకాయిలు చెల్లించాలి**

సిరిసిల్ల నేతన్నలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, కేసీఆర్ కిట్లు, రంజాన్, క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌ల ద్వారా నిరంతర ఉపాధి కల్పించామని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆర్డర్లను నిలిపివేయడంతో ఉపాధి అవకాశాలు తగ్గాయని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న రూ.60 కోట్ల బకాయిలు చెల్లించి, 10 శాతం నూలు సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమాను పునరుద్ధరించాలని కోరారు. అప్పారెల్ పార్క్, 88 ఎకరాల వీవింగ్ పార్క్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**రైతులు.. విద్యార్థుల సమస్యలపై గడువులు**

రైతు భరోసా బకాయిల చెల్లింపు, ఎకరాకు రూ.15 వేల సాయం, రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేయడం, రైతు బీమా పునరుద్ధరణకు స్పష్టమైన గడువులు ప్రకటించాలని కేటీఆర్ కోరారు. మల్కపేట నుంచి అప్పర్ మానేరు వరకు సాగునీటి పనులు పూర్తి చేయాలని అన్నారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు, మన ఊరు-మన బడి బకాయిల చెల్లింపు, కొత్త పరిశ్రమలు, ఆక్వా హబ్, ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

**హామీలన్నింటికీ తేదీలు ప్రకటించాలి**

మహిళలకు నెలకు రూ.2,500 సాయం, పెరిగిన పెన్షన్లు, కల్యాణలక్ష్మి తులం బంగారం, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కూటర్లు, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల సాయం వంటి హామీలను అమలు చేయాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చులు, పెండింగ్ పనులు, కొత్త ప్రాజెక్టులపై మరో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. సీఎం పర్యటనలో రాజకీయ విమర్శలకంటే ప్రజల సమస్యలకు సమాధానాలు, హామీల అమలుకు నిర్దిష్ట తేదీలు ప్రకటించాలని కేటీఆర్ కోరారు.

# బీఆర్ఎస్‌పై ప్రజల్లో అదే నమ్మకం.. అదే దీమా



- ఫస్ట్ ఆఫ్ డిజాస్టర్.. సెకండ్ ఆఫ్ దారుణం
- గులాబీ పార్టీపై జనంలో అభిమానం తగ్గలేదన్న కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఫస్ట్ ఆఫ్ డిజాస్టర్.. సెకండ్ ఆఫ్ ఇంకా పెద్ద డిజాస్టర్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డిని నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్టేనని విమర్శించారు. కరెంట్, నీళ్లు, ఉద్యోగాలు, శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 30 శాతం కమిషన్లతో రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశారని విమర్శించారు.

**కేసీఆర్ పాటలపై రాజకీయ రగడ**

శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు డీజేలు ఆపే పనిలో పడ్డారని కేటీఆర్ విమర్శించారు. నిమజ్జనాల్లో కేసీఆర్ పాటలు పెడితే డీజేలు నిలిపివేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల మనసుల్లో కేసీఆర్ స్థానం ఇంకా అలాగే ఉందని అన్నారు. స్వేచ్ఛ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసే నాయకుడిగా కేసీఆర్‌ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్యారడైజ్ సినిమాలో కేసీఆర్ కనిపించిన కొద్దిసేపే ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీపై కేటీఆర్ సందేహాలు**

రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ప్రస్తుత సమస్యలను పరిష్కరించకుండా ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేవారు పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. రాయదుర్గం-శంషాబాద్ మెట్రో ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే పూర్తయ్యేదని అన్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా 32 ఎస్టీపీల పనులు పూర్తిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని దీమా వ్యక్తం చేశారు.

# బీజేపీ ఓటు చోర్

- ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు
- పేదలకు నాణ్యమైన సన్నబియ్యం




స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా రాష్ట్రంలో పేద కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణలో దాదాపు 90 శాతం మంది పేదలకు ఈ పథకం ద్వారా బియ్యం అందుతోందని పేర్కొన్నారు. గతంలో నాణ్యత లేని బియ్యం పంపిణీ జరిగేదని, లబ్ధిదారులు వాటిని విక్రయించుకునే పరిస్థితి ఉండేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ జరగలేదని ఉత్తమ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత ఉన్న కుటుంబాలకు కొత్త కార్డుల పంపిణీ ప్రారంభించిందని చెప్పారు.

**సూర్యాపేటలో లక్షల మందికి ప్రయోజనం**

సూర్యాపేట జిల్లాలో మూడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని, దాదాపు పది లక్షల మంది సన్నబియ్యం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని మంత్రి వెల్లడించారు. తన నియోజకవర్గ పరిధిలో లక్షకు పైగా కొత్త కార్డులు జారీ చేశామని, వాటి ద్వారా సుమారు మూడు లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ వ్యవస్థను విస్తరిస్తోందని చెప్పారు. ఓటు చోరీ ఆరోపణలపై రాజకీయ చర్చ కొనసాగుతున్న సమయంలోనే పేదల సంక్షేమ పథకాల అమలును ప్రస్తావిస్తూ ఉత్తమ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# ఓట్ చోరీ చేయాల్సిన అవసరం లేదు

- ఆరోపణలు కాదు.. రుజువులు చూపండి
- రాహుల్‌పై కిషన్ రెడ్డి, రామ్ మాధవ్ ఆగ్రహం

కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిన ప్రతిసారీ ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందించడం అలవాటుగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. "మేం ఓట్లు దొంగిలించం.. ప్రజల హృదయాలు గెలుస్తాం" అని అన్నారు. ఎన్నికల సంఘం కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత లేదని, ఈవీఎంలు రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై వరుస ఆరోపణలు చేయడం రాజకీయంగా సరైన విధానం కాదని పేర్కొన్నారు.

**సంస్థలను బలహీనపరుస్తున్నారన్న ఆరోపణ**

రాహుల్‌గాంధీ సైన్యం, వైమానిక దళం, ఎన్నికల సంఘం, లోక్‌సభ స్పీకర్, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో ఇందిరాపార్క్ వద్ద ప్రజాస్వామ్య నిరసనకు సైతం కోర్టు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా ఇతర రాష్ట్రాల్లో రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. దేశానికి స్థిరమైన ప్రభుత్వం, సమర్థ నాయకత్వం కావాలన్నదే ప్రజల ఆకాంక్షగా పేర్కొన్నారు.

**ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్‌కు ప్రశ్నలు**

పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలనపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను కిషన్‌రెడ్డి తప్పుబట్టారు. మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి నమోదులు, నకిలీ లేదా పునరావృత ఓట్లను తొలగించడం అవసరమేనని అన్నారు. తప్పులున్న ఓటర్ల జాబితాను సరిదిద్దే ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల కోసం వివాదాస్పదం చేయవద్దని కోరారు. ఈ ప్రక్రియ సుప్రీంకోర్టు ఆదేశాలు, పర్యవేక్షణలో జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

**రామ్‌మాధవ్: ఆరోపణలకు ఆధారాలేవీ లేవు**

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్‌మాధవ్ తిరుపతిలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేస్తున్న ఓటు చోరీ ఆరోపణలను నిరాధారమైనవిగా అభివర్ణించారు. ప్రజల తీర్పును అంగీకరించలేకే ప్రతిపక్షాలు రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు రాజ్యాంగ సంస్థలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 7 నుంచి సేవా సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానాన్ని గెలిచే లక్ష్యంతో పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు.

# ఎర్రగడ్డ డాక్టర్‌కు డిజిటల్ పోటు

## లాభాల మాయలో రూ.14.61 కోట్లు!

**ఒక్క ఫేస్‌బుక్ పరిచయం.. కొన్ని మధురమైన మాటలు.. ఆ తర్వాత భారీ లాభాల కల! షేర్ మార్కెట్‌లో కోట్లు సంపాదించొచ్చన్న మాయమాటలు నమ్మిన ఓ వైద్యుడికి చివరికి మిగిలింది నమ్మశక్యం కాని నష్టం. హైదరాబాద్ ఎర్రగడ్డకు చెందిన ఈ డాక్టర్ నకిలీ ట్రేడింగ్ యాప్ మాయలో చిక్కుకుని ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తొలుత పెట్టిన డబ్బుకు లాభాలు వస్తున్నట్లుగా చూపించారు. స్క్రీన్‌పై పెరుగుతున్న అంకెలు ఆశను పెంచాయి. ఆ ఆశే పెట్టుబడులను పెంచించింది. ఒకసారి కాదు.. పదేపదే డబ్బులు బదిలీ చేయించారు. అసలు లాభం ఎక్కడా లేదు.. కనిపించిన లాభాలన్నీ మోసగాళ్ల సృష్టే! చివరకు ఖాతాలోని కోట్ల రూపాయలు మాయమైన తర్వాత అసలు నాటకం బయటపడింది. కంబోడియా తదితర ప్రాంతాల నుంచి ఈ ముఠా నడిచినట్లు దర్యాప్తులో తేలింది. కొందరు నిందితులు అరెస్టయ్యారు. కానీ ప్రశ్న మాత్రం అక్కడితో ముగియదు. ఇంతటి భారీ ఆర్థిక స్థాయి ఉన్న వ్యక్తినే మోసం చేయగలిగితే.. సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి? లాభాల పేరుతో సాగుతున్న ఈ డిజిటల్ దోపిడీ వెనుక అసలు వ్యూహం ఏమిటి? ఒక్క క్లిక్‌తో కోట్లను కొల్లగొట్టే ఆ ముఠా ఎలా వల వేసింది? అసలు ఈ మాయలో ఇంకెంత మంది చిక్కుకున్నారు?**

షేర్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయన్న మాట నమ్మితే చాలు.. డబ్బు గాల్లో కలిసిపోతుందని మరోసారి తేలింది. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రేమ్‌నగర్‌కు చెందిన ఓ వైద్యుడు నకిలీ షేర్ ట్రేడింగ్ ముఠా వలలో పడి ఏకంగా రూ.14.61 కోట్లు కోల్పోయారు. ఫేస్‌బుక్‌లో 'మోనిక' పేరుతో పరిచయమైన వ్యక్తి తొలుత మాటలు కలిపారు. ఆ తర్వాత పెట్టుబడులతో పెద్ద లాభాలు వస్తాయని నమ్మించారు. నకిలీ యాప్, వెబ్‌సైట్ చూపించి వరుసగా డబ్బులు పెట్టించారు. లాభాలు కనిపిస్తున్నాయనే భ్రమ కల్పించారు. చివరకు అసలు విషయం తెలిసేసరికి ఖాతా ఖాళీ!



**ముందు లాభాల స్క్రీన్.. తర్వాత ఖాళీ ఖాతా!**

ఇదంతా చూస్తుంటే సైబర్ మోసగాళ్ల పాత ఫార్ములా ఇంకా ఎంత పనిచేస్తుందో అర్థమవుతోంది. "మీరు పెట్టుబడి పెట్టండి.. మేం లాభాలు చూపిస్తాం" అంటూ నమ్మించడం, నకిలీ ఖాతాల్లో లాభాలు కనిపించేలా చేయడం, మరింత పెట్టుబడి పెట్టించడం.. ఇదే మాయాజాలం. కంబోడియా తదితర ప్రాంతాల నుంచి ముఠా కార్యకలాపాలు సాగించినట్లు దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. కోట్ల రూపాయలు సంపాదించిన వ్యక్తి కూడా ఒక ఫేస్‌బుక్ పరిచయాన్ని నమ్మి ఇంత భారీ మొత్తాన్ని కోల్పోవడం పరిస్థితి తీవ్రతను చూపిస్తోంది. సైబర్ మోసం ముందు చదువు, వృత్తి, ఆర్థిక స్థాయి ఏవీ అడ్డుకావని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

**మోసపోతూనే ఉన్నాం.. నేర్చుకోవడం లేదా?**

ఒక్కసారి కాదు.. పదేపదే హెచ్చరికలు వస్తున్నా నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, అధిక లాభాల హామీలు, అపరిచితుల పెట్టుబడి సూచనల వలలో పడుతున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కేసులో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దర్యాప్తు చేపట్టి పలువురు నిందితులను అరెస్టు చేసింది. కానీ పోయిన రూ.14.61 కోట్లే అసలు విషాదం. లాభం ఆశ చూపితే వెంటనే నమ్మడం.. స్క్రీన్‌పై అంకెలు కనిపిస్తే నిజమైన లాభాలుగా భావించడం.. ఇదే మోసగాళ్లకు ఆయుధంగా మారుతోంది. మోసం కొత్తది కాదు.. మోసపోయే తీరు మాత్రం మారడం లేదు. కోట్ల రూపాయలు ఉన్నా ఒక్క తప్పు క్లిక్ చాలు.. జీవితకాల సంపాదన క్షణాల్లో మాయమవుతుందన్న చేదు నిజాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.



# దసరా, దీపావళి ధమాకా

- పండుగ వేళ గృహోపకరణాల ధరల షాక్
- అక్టోబర్ 1 నుంచి మోత

అక్టోబర్ 1 నుంచి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ధరలు 5 నుంచి 8 శాతం వరకు పెరగనున్నాయి. కాపర్, స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ ధరల పెరుగుదలతో పాటు రవాణా ఖర్చులు, డాలర్ ప్రభావం కంపెనీలపై భారంగా మారాయి. ఫలితంగా ఆ భారం ఇప్పుడు వినియోగదారుడి భుజాలపై పడుతోంది. ముఖ్యంగా ఏసీల ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కొన్ని కంపెనీలు ధరలు పెంచగా.. మరికొన్ని సంస్థలు అక్టోబర్ నుంచి కొత్త ధరలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే కథలో ఓ చిన్న ఊరట కూడా ఉంది. దుకాణాల్లో పాత ధరలకు కొనుగోలు చేసిన సరుకు ఇంకా ఉండటంతో దసరా, దీపావళి వరకు కొంత స్టాక్ పాత ధరలకే దొరికే అవకాశం ఉంది. మరి ఇప్పుడు కొనాలా? కొద్దిరోజులు ఆగాలా? పండుగ ఆఫర్ పేరుతో నిజంగా ఆదా అవుతుందా? ధరల పెంపు వెనుక అసలు కారణమేంటి? సామాన్యుడి జేబుపై పడే ప్రభావం ఎంత?

దుకాణాల్లో పాత ధరలకు కొనుగోలు చేసిన సరుకు ఇంకా ఉండటంతో దసరా, దీపావళి వరకు కొంత స్టాక్ పాత ధరలకే దొరికే అవకాశం ఉంది. మరి ఇప్పుడు కొనాలా? కొద్దిరోజులు ఆగాలా? పండుగ ఆఫర్ పేరుతో నిజంగా ఆదా అవుతుందా? ధరల పెంపు వెనుక అసలు కారణమేంటి? సామాన్యుడి జేబుపై పడే ప్రభావం ఎంత?

దసరా, దీపావళి వచ్చాయంటే ఇంట్లో కొత్త వస్తువు కొనాలన్న ఆశ ఉంటుంది. ఈసారి ఆ ఆశకు ధరల పెంపు షాక్ తగలనుంది. ఏసీ, టీవీ, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ కొనాలనుకునే వారు అక్టోబర్ 1 నుంచి అదనంగా డబ్బు ఖర్చు చేయాల్సి రావచ్చు. కంపెనీలు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను సగటున 5 నుంచి 8 శాతం వరకు పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. కాపర్, స్టీల్, అల్యూమినియం, ప్లాస్టిక్ ధరలు పెరగడం, రవాణా ఖర్చులు ఎక్కువవడం, డాలర్ విలువ పెరగడం దీనికి కారణాలుగా కంపెనీలు చెబుతున్నాయి.

**ఏసీ కొంటే అదనపు భారం**

వేసవిలోనే కాదు.. పండుగ సమయంలో ఏసీ కొనాలని భావిస్తున్న కుటుంబాలకు ఖర్చు మరింత పెరగొచ్చు. ఏసీల ధరలు 5-8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. కొన్ని కంపెనీలు ఇప్పటికే ధరలు పెంచాయి. డైకిన్ సెప్టెంబర్ 16 నుంచే 8-10 శాతం పెంపు చేసింది. హయ్యర్ అక్టోబర్ 1 నుంచి ఏసీలపై 5 శాతం పెంచనుంది. టీవీలు, వాషింగ్ మెషీన్ల ధరలు కూడా 2-3 శాతం పెరగొచ్చు. అంటే రూ.50 వేల ఏసీ కొనేవారు మరో రూ.2,500 నుంచి రూ.4 వేల వరకు అదనంగా చెల్లించే పరిస్థితి రావచ్చు.

**ఇప్పుడే కొంటే కొంత మేలు**

అయితే పండుగకు ముందే కొనేవారికి కొంత ఊరట ఉంది. దుకాణాల్లో పాత ధరలకు తెచ్చిన సరుకు ఇంకా ఉండటంతో దసరా, దీపావళి వరకు పాత ధరలకే కొన్ని వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఈ నిల్వలు పూర్తయ్యాక కొత్త ధరలు పూర్తిగా అమల్లోకి రావచ్చు. ఇన్‌పుట్ ఖర్చులు తగ్గకపోతే డిసెంబర్, జనవరిలో కూడా మరిన్ని ధరల పెంపులు రావచ్చని కంపెనీలు చెబుతున్నాయి. అందుకే అత్యవసరంగా వస్తువు కొనాల్సిన కుటుంబాలు ధరలు, పాత స్టాక్, పండుగ ఆఫర్లను పోల్చి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి. పండుగ సీజన్‌లోనే పరిశ్రమకు 30-40 శాతం అమ్మకాలు జరుగుతుండటంతో ఈసారి పండుగ కొనుగోళ్లు సామాన్యుడి జేబుకు నిజమైన పరీక్షగా మారనున్నాయి.

# కొత్త బార్లకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

## 41 కొత్త లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం



తెలంగాణలో కొత్తగా 41 బార్లు, రెస్టారెంట్ బార్లకు లైసెన్సులు ఇవ్వాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధిలో 14 బార్లు ఉండగా, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో మరో 27 బార్లకు అవకాశం కల్పించారు. దరఖాస్తు రుసుము రూ.లక్షగా నిర్ణయించారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

**హైదరాబాద్ పరిధిలో 14 బార్లకు అవకాశం**

హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పరిధిలోని 14 బార్లకు అబ్కారీ భవన్‌లోని కమిషనర్ కార్యాలయంతో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అలియాబాద్‌లో ఒక బార్, చింతల్‌పల్లి-ఎల్లంపేట మున్సిపాలిటీలో రెండు బార్లకు దరఖాస్తులు ఆహ్వానించారు. చెవెళ్లలో ఒకటి, మొయినాబాద్‌లో రెండు బార్లకు అవకాశం ఇచ్చారు. కోడంగల్, పరిగి, గడ్డిపోతారం, కోహీర్ ప్రాంతాల్లో ఒక్కో బార్‌కు లైసెన్స్ ఇవ్వనున్నారు. గుమ్మడాల మున్సిపాలిటీలో రెండు బార్లకు అవకాశం కల్పించారు. మిగిలిన జిల్లాల్లో దరఖాస్తులను కమిషనర్, జిల్లా ఎక్సైజ్ అధికారులు, సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి.

**జిల్లాల్లోనూ విస్తరించిన కొత్త బార్ల జాబితా**

ఆసిఫాబాద్, అశ్వారావుపేట, కల్లూరు, మక్తల్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, బోధన్, బీద్దకుంట, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, కేసముద్రం, ములుగు ప్రాంతాల్లోనూ కొత్త బార్లకు దరఖాస్తులు కోరారు. వార్షిక ఎక్సైజ్ రుసుము ప్రాంతాన్ని బట్టి రూ.30 లక్షల నుంచి రూ.44 లక్షల వరకు ఉండనుంది.

బార్ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి గడువు కీలకం కానుంది. సెప్టెంబర్ 28న ప్రక్రియ ప్రారంభమై అక్టోబర్ 12తో ముగియనున్న నేపథ్యంలో ఆసక్తి ఉన్న వ్యాపారులు నిర్దేశిత కార్యాలయాల్లోనే దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది.

# తిరుమలకు నవరాత్రుల శోభ

## అక్టోబర్ 12 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల శ్రీవారి నవనవరాత్రి బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు ప్రారంభించింది. అక్టోబర్ 12 నుంచి 20 వరకు తొమ్మిది రోజుల పాటు స్వామివారి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. దసరా నవరాత్రుల సమయంలో అదనపు చాంద్రమాసం వచ్చిన సంవత్సరాల్లో ఈ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. అక్టోబర్ 11న రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య అంకురార్పణతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. వాహన సేవలు సాధారణంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్నారు.

### గరుడసేవకు ప్రత్యేక ప్రాధాన్యం

నవనవరాత్రి బ్రహ్మోత్సవాల్లో పలు వాహన సేవలు భక్తులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. అక్టోబర్ 16న గరుడ వాహన సేవ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11.30 గంటల వరకు నిర్వహిస్తారు. అక్టోబర్ 17న పుష్పక విమానం, అక్టోబర్ 19న స్వర్ణ రథోత్సవం జరగనుంది. అక్టోబర్ 20న ఉదయం 6 గంటలకు చక్రస్నానం నిర్వహిస్తారు. పెద్దశేష వాహనం, చిన్నశేష వాహనం, హంస వాహనం, సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం, కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, హనుమంత వాహనం, గజ వాహనం, సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవలు కూడా ఉత్సవాల్లో భాగంగా ఉంటాయి.

### భారీగా భక్తులు వచ్చే అవకాశం

అక్టోబర్ 12న పెద్దశేష వాహనంతో ఉత్సవాలు ప్రారంభమై, అక్టోబర్ 20న చక్రస్నానంతో ముగుస్తాయి. గరుడ వాహనం, స్వర్ణ రథం, చక్రస్నానం ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. సాధారణ వార్షిక బ్రహ్మోత్సవాలకు భిన్నంగా నవనవరాత్రి బ్ర



హ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథోత్సవం, ధ్వజావరోహణం ఉండవు. తొమ్మిది రోజుల వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేయనుంది. భక్తులకు దర్శనం, వాహన సేవలు సౌకర్యవంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారిస్తోంది.





### 28 రోజుల దోపిడీకి చెక్

# ఇక 30 రోజుల రీచార్జ

## వినియోగదారులకు నెల ఊరట

**ప్రీపెయిడ్ మొబైల్ వినియోగదారులకు ట్రాయ్ కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటివరకు చాలా కంపెనీలు 28 రోజుల చెల్లుబాటు ఉన్న ప్లాన్లను నెలవారీ రీచార్జ్‌లుగా చూపిస్తూ వచ్చాయి. ఒక నెలను 28 రోజులుగా లెక్కించడంతో వినియోగదారుడు ఏడాదిలో 12 నెలలకు బదులు దాదాపు 13 సార్లు రీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే ప్రతి నెల రీచార్జ్ చేస్తున్నామనే భావన ఉన్నా, ఏడాది చివరికి ఒక అదనపు రీచార్జ్ భారం పడేది. దీనిపై చాలాకాలంగా వినియోగదారుల్లో అసంతృప్తి ఉంది. ఇప్పుడు ట్రాయ్ తీసుకొచ్చిన టెలికామ్ కన్జూమర్స్ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ లోని 30వ సవరణ 2026 ఈ విధానంలో కీలక మార్పుకు మార్గం సుగమం చేసింది. ట్రాయ్ ఈ తుది నిబంధనలను 2026 సెప్టెంబర్ 22న విడుదల చేసింది.**

### 30 రోజుల చెల్లుబాటుతో కొత్త వెసులుబాటు

కొత్త నిబంధనల ప్రకారం టెలికాం కంపెనీలు 30 రోజుల చెల్లుబాటు ఉన్న స్పెషల్ టారిఫ్ వోచర్స్, ఎస్టీవీలు, 30 రోజుల కంటే తక్కువ వ్యవధికి సంబంధించిన వాయిస్‌ఎస్ఎంఎస్ ప్రత్యేక ప్యాక్‌లను అందించేలా వ్యవస్థను మార్చాలి. అంతేకాదు, ప్రతి నెల అదే తేదీన రీచార్జ్ పునరుద్ధరించుకునే అవకాశం కూడా నిబంధనల్లో ఉంది. ఉదాహరణకు 10వ తేదీన నెలవారీ ప్లాన్ తీసుకుంటే, తరువాతి నెలల్లో కూడా 10వ తేదీనే పునరుద్ధరణ తేదీగా ఉండాలి. ఆ తేదీ లేని నెలలో ఆ నెల చివరి తేదీని పరిగణనలోకి తీసుకోవాలి. దీనివల్ల "28 రోజులు = నెల" అనే లెక్కకు బదులుగా వినియోగదారుడికి నిజమైన నెలవారీ చెల్లుబాటు దిశగా ఎంపిక లభిస్తుంది. అయితే 30 రోజుల ప్లాన్ 365 రోజులకు అచ్చంగా 12 సార్లు సరిపోతుందని కాదు... 12×30 అంటే 360 రోజులు మాత్రమే. పూర్తి ఏడాది లెక్కలో మిగిలే ఐదు రోజులను కూడా వినియోగదారు పరిగణనలోకి తీసుకోవాలి.

### డేటా వద్దంటే డబ్బెందుకు?

ట్రాయ్ నిబంధనల్లో మరో ముఖ్యమైన మార్పు వాయిస్, ఎస్ఎంఎస్ మాత్రమే ఉపయోగించే వారికి ప్రత్యేక ఎస్టీవీలు అందించడం. ప్రస్తుతం డేటా అవసరం లేని వ్యక్తి కూడా కాల్స్, ఎస్ఎంఎస్‌లతో పాటు డేటా కలిపిన బండిల్ ప్యాక్ తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఇకపై బండిల్ ప్లాన్‌లో ఉన్న ప్రతి 30 రోజుల, 30 రోజుల కంటే తక్కువ వ్యవధికి అనుగుణంగా వాయిస్‌ఎస్ఎంఎస్ మాత్రమే ఉండే ఎస్టీవీ అందించాల్సి ఉంటుంది. అంతేకాదు, ఎక్కువ కాలం చెల్లుబాటు కలిగిన బండిల్ ఎస్టీవీలకు అనుగుణంగా కనీసం ఒక దీర్ఘకాలిక వాయిస్‌ఎస్ఎంఎస్ ఎస్టీవీ కూడా ఉండాలి. డేటా వాడని ఫీచర్‌ఫోన్ వినియోగదారులు, వృద్ధులు, కాల్స్ మాత్రమే ఎక్కువగా చేసే వారు తమకు అవసరమైన సేవకే డబ్బు చెల్లించే అవకాశం పొందుతారు. తక్కువ ఆదాయం ఉన్న వినియోగదారులకు తక్కువ వ్యవధి, తక్కువ ఖర్చు ఎంపికలు పెరగడం ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి.

### ఎప్పటి నుంచి అమలు? ఏమి మారుతుంది?

ఇది సెప్టెంబర్ 22న ప్రకటించిన వెంటనే అన్ని కంపెనీల్లో అదే రోజు నుంచి అమలైన మార్పు కాదు. ట్రాయ్ అధికారికంగా నిబంధనలు విడుదల చేసింది; అమలు కోసం గెజిట్ లో ప్రచురణ అనంతర నిబంధనలను చూడాలి. అందువల్ల అక్టోబర్ 21, 2026ను కచ్చితమైన అమలు తేదీగా ముందుగానే చెప్పడం కంటే, అధికారిక గెజిట్ లో పేర్కొన్న అమలుదినాన్ని అనుసరించడం సరైనది. కొత్త విధానం అమల్లోకి వచ్చిన తర్వాత ఎయిర్‌టెల్, జియో, వీఐ, బీఎస్ఎన్ఎల్ వంటి ఆపరేటర్లు తమ ప్రీపెయిడ్ ప్లాన్ ఎంపికలను నిబంధనలకు అనుగుణంగా మార్చాల్సి ఉంటుంది. వినియోగదారులకు దీని అసలు ప్రయోజనం ఎక్కువ ప్లాన్లు రావడంలో మాత్రమే కాదు.. తమ వినియోగానికి సరిపోని డేటా కోసం అదనంగా చెల్లించకుండా, అవసరమైన కాల్స్, ఎస్ఎంఎస్‌లకే సరిపోయే ప్యాక్ ఎంచుకునే అవకాశం రావడంలో ఉంది. ట్రాయ్ కూడా తక్కువ ఆదాయ వినియోగదారులకు తమ అవసరం, ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా రీచార్జ్ చేసుకునే అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేసింది.

### వినియోగదారుడే కేంద్రంగా మారాలి

ఇన్నాళ్లూ 28 రోజుల చక్రాలు, పరిమిత వాయిస్‌ఎస్ఎంఎస్ ఎంపికలు, అవసరం లేని డేటాతో కూడిన ప్యాక్‌లు సామాన్య మొబైల్ వినియోగదారుడిపై అదనపు ఖర్చు మోపిన అంశాలుగా చర్చకు వచ్చాయి. ఇకపై పరిస్థితి మారాలి. వినియోగదారుడు ఏ సేవ కావాలంటే అదే తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. డేటా అవసరం లేకపోతే డేటా కోసం డబ్బు ఎందుకు? నెలను ఉపయోగిస్తే 28 రోజుల లెక్క ఎందుకు? సామాన్యుడి అవసరాన్ని బట్టి ధర, చెల్లుబాటు, సేవ ఉండాలి. ఇదే ట్రాయ్ తాజా నిబంధనల అసలు సందేశం. ఈ అంశంపై మార్చి 11న పార్లమెంట్‌లో రాఘవ్ చద్దా కూడా వినియోగదారుల పరిమిత రీచార్జ్ ఎంపికలను ప్రస్తావించి, చౌకైన, మరింత సౌకర్యవంతమైన అవకాశాలు కల్పించాలని కోరారు. ఇప్పుడు ట్రాయ్ తుది నిబంధనలు తీసుకురావడంతో చర్చకు నియంత్రణ పరమైన రూపం వచ్చింది. ఇన్నాళ్లూ ఎలా వసూలు చేశారన్నది పక్కనపెడితే.. ఇకనైనా టెలికాం కంపెనీలు సామాన్యుడి జేబును దృష్టిలో పెట్టుకుని మారాలి. వినియోగదారుడి డబ్బుకు విలువ ఇవ్వాలి. "ప్లాన్ మీది.. ఎంపిక మాది" అనే పరిస్థితి కాదు.. "అవసరం మాది.. ప్లాన్ కూడా మాకు తగ్గట్టే ఉండాలి" అన్నదే ఇక కొత్త నిబంధనల స్ఫూర్తి కావాలి.



# వరల్డ్‌స్కిల్స్‌లో తెలంగాణ యువత సత్తా!

- మెహ్రున్నిసాకు సిల్వర్.. యశ్వంత్‌కు గౌరవం

చైనాలోని షాంఘైలో జరిగిన వరల్డ్‌స్కిల్స్ కాంపిటీషన్-2026లో తెలంగాణ యువత ప్రతిభ చాటింది. రాష్ట్రం నుంచి ముగ్గురు పోటీల్లో పాల్గొనగా ఇద్దరు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు. లాజిస్టిక్స్ అండ్ ఫ్రైట్ ఫార్వార్డింగ్ విభాగంలో మెహ్రున్నిసా సిల్వర్ మెడల్, క్యాబినెట్ మేకింగ్‌లో కె. యశ్వంత్ చారి మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ అందుకున్నారు. తెలంగాణ యువత సాధించిన విజయంపై శక్తి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి హర్షం వ్యక్తం చేసి, విజేతలను అభినందించారు. ప్రపంచ వేదికపై రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు.

### ప్రపంచ వేదికపై భారత్ మెరుగైన ప్రదర్శన

వరల్డ్‌స్కిల్స్ షాంఘై-2026లో భారత్ 10వ స్థానంలో నిలిచి 6 సిల్వర్ మెడల్స్, 20 మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులు సాధించిందని మంత్రి తెలిపారు. 2024 ఫ్రాన్స్ పోటీల్లో 13వ స్థానంలో ఉన్న భారత్ ఈసారి 10వ స్థానానికి చేరిందన్నారు. దేశం నుంచి 70 మంది 63 నైపుణ్య విభాగాల్లో పోటీపడ్డారు. ఆధునిక సాంకేతికత, ఇంజినీరింగ్, డిజిటల్, తయారీ, సర్వీస్ రంగాల్లో ప్రతిభ చూపారు. తెలంగాణకు గతంలో కాంస్యం రాగా, ఈసారి సిల్వర్‌తో పాటు మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడం ప్రత్యేక విజయమని మంత్రి పేర్కొన్నారు. యువతకు ఆధునిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అనుసంధానం కల్పిస్తే మరిన్ని ప్రపంచస్థాయి విజయాలు సాధిస్తారని అన్నారు.

# కేబుల్ దొంగల అరెస్ట్



ప్రొద్దుటూరు కొర్రపాడు రోడ్డులోని ఎస్ఎస్ మాల్ వద్ద రూ.లక్ష విలువైన 68 కిలోల ఎలక్ట్రికల్ కేబుల్ చోరీ కేసులో ముగ్గురు నిందితులను త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 24న తెల్లవారుజామున మాల్ దక్షిణం వైపున ఉంచిన కేబుల్ వీల్ నుంచి సుమారు 85 మీటర్ల కేబుల్‌ను కట్ చేసి దొంగిలించినట్లు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు విశ్వసనీయ సమాచారంతో జమ్మలమడుగు బైపాస్ రోడ్డులోని టీవీఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను చూసి కేబుల్ చుట్టను పడేసి పారిపోయేందుకు ప్రయత్నించినా వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కొట్టం నాగార్జున, అరకటవేముల వెంకటేష్, బండారు శ్రీనివాసులు నిందితులుగా గుర్తించారు. ఎలక్ట్రికల్ కేబుల్స్, రాగి వైర్లు వంటి విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.



# డాలర్ డీల్‌లో భారీ దోపిడీ!

- కారు అద్దాలు పగులగొట్టి దాడి

**డాలర్లు వస్తాయని ఆశ.. చేతిలో భారీ నగదు.. వెంట బంగారం.. డీల్ కుదిరితే లాభమే అనుకున్నాడు.. కానీ క్షణాల్లో సీన్ మారిపోయింది! విశాఖపట్నం డైమండ్ పార్క్ సమీపంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. సోషల్ మీడియా పరిచయం ద్వారా మొదలైన డాలర్ మార్పిడి డీల్.. ఏకంగా రూ.68 లక్షల నగదు, సుమారు 120 గ్రాముల బంగారం దోపిడీకి దారితీసింది. రమేష్ అనే వ్యక్తిని రాజు అనే వ్యక్తి సంప్రదించి.. భారత కరెన్సీకి అమెరికన్ డాలర్లు ఇస్తానని నమ్మించినట్లు పోలీసులు తెలిపారు. మాట నమ్మిన రమేష్ స్నేహితుడితో కలిసి కారులో నగదు, బంగారంతో డైమండ్ పార్క్‌కు చేరుకున్నాడు. అప్పటికే అక్కడ మరో ట్విస్ట్ ఎదురైంది. కొందరు వ్యక్తులు వచ్చి తాము రాజు పంపినవాళ్లమని చెప్పడంతో అనుమానం మొదలైంది. కారు దిగేందుకు రమేష్ నిరాకరించడంతో అద్దాలు పగిలాయి.. దాడి జరిగింది.. క్షణాల్లో నగదు, బంగారం మాయమయ్యాయి! అసలు రాజు ఎవరు? వచ్చిన వారు నిజంగానే అతని మనుషులా? లేక ముందే పన్నిన పక్కా ప్లానా? డాలర్ల ఆశ చూపి వల వేసిన ఈ ముఠా వెనుక ఇంకా ఎవరున్నారు? పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టడంతో ఈ కేసులో దాగిన అసలు కథపై ఉత్కంఠ పెరుగుతోంది.**

విశాఖపట్నంలో డాలర్ల మార్పిడి పేరుతో వచ్చిన ఓ డీల్ చివరకు భారీ దోపిడీకి దారితీసింది. ద్వారక పోలీస్‌స్టేషన్ పరిధిలోని డైమండ్ పార్క్ సమీపంలో శుక్రవారం రాత్రి రూ.68 లక్షల నగదు, 120 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. విశాఖకు చెందిన కె. రమేష్‌కు సోషల్ మీడియా ద్వారా రాజు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. భారత కరెన్సీ తీసుకుంటే అమెరికన్ డాలర్లు ఇస్తానని రాజు నమ్మించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో రమేష్ ఓ స్నేహితుడితో కలిసి నగదు, బంగారంతో కారులో డైమండ్ పార్క్ వద్దకు చేరుకున్నారు.

### రాజు పంపాడంటూ వచ్చి దోపిడీ

కారు అక్కడ నిలిపి ఉండగా కొందరు వ్యక్తులు వచ్చి రాజు తమను పంపించాడని చెప్పడంతో రమేష్‌కు అనుమానం వచ్చింది. ఆయన కారు నుంచి బయటకు రావడానికి నిరాకరించడంతో దుండగులు కారు అద్దాలు పగులగొట్టి లోపలున్న వారిపై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం రూ.68 లక్షల నగదు, సుమారు 120 గ్రాముల బంగారంతో పరారైనట్లు పోలీసులు తెలిపారు. రమేష్ ఫిర్యాదు ఆధారంగా ద్వారక పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# మృతుల కుటుంబాలకు ప్రశాంత్ రెడ్డి అండ

రుద్రంగి మండలంలోని మానాల గ్రామం, పరిసర తండాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పర్యటించి ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ తండాకు చెందిన మాలోత్ బాసు, రూప్ల తండా గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా చందర్ నాయక్, రూప్ల తండా మాజీ సర్పంచ్ భూక్యా రాజు నాయక్ తల్లి, అడ్డబోర్ తండా మాజీ సర్పంచ్ మోహన్ అన్న బాపూరావు, వీరుని తండా సీనియర్ నాయకుడు గుగులోత్ వర్జ్య భార్య సుబ్బమ్మ, మానాల గ్రామానికి చెందిన మెడికల్ శ్రీనివాస్ తల్లి మృతితో ఆయా కుటుంబాలను ఆయన పరామర్శించారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వన్యప్రాణుల ముఠా పట్టివేత

ప్రొద్దుటూరులో వన్యప్రాణుల చర్మాల అక్రమ రవాణా ముఠా గుట్టును అటవీశాఖ అధికారులు రట్టు చేశారు. మైదుకూరు ఫారెస్ట్ స్పెషల్ టీమ్ నిర్వహించిన దాడుల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి పరారయ్యాడు. నిందితుల నుంచి ఐదు చర్మాలు, 23 పులి గోర్లు స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు కీలక విషయాన్ని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఒక దుప్పి చర్మం మాత్రమే అసలైనదిగా, మిగిలిన పులి చర్మాలు నకిలీవిగా తేల్చారు. నకిలీ చర్మాలను అసలైనవిగా చూపించి అక్రమ రవాణాకు ప్రయత్నించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారానికి కడప పట్టణంతో బలమైన సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. జిల్లా అటవీశాఖ అధికారి టి. రాజశేఖర్ బాబు, ప్రొద్దుటూరు సబ్ డీఎఫ్ఓ సంకేత్ సునీల్ గరుడ్, ఎఫ్ఆర్ఓలు హేమాంజలి, నయంఅలి తదితరులు దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు.

# ముసలి కళ్లకు రాజన్న వెలుగులు



## ప్రజాసేవలో మిన్న.. రాజకీయాల్లో భిన్నం..



"నాకు కండ్లు కనబడతలేవయ్యా.." అంటూ ఓ వృద్ధుడు ఆవేదన వ్యక్తం చేస్తే.. "నీ వల్లే కళ్లకు ఆపరేషన్ చేయించుకుంటున్నయ్యా" అంటూ ఓ తల్లి చెప్పిన మాటలు సంస్థాన్ నారాయణ్‌పూర్ కంటి శిబిరంలో ఆప్యాయతను నింపాయి. "మమ్మల్ని పెద్దకొడుకులా చూసుకుంటున్నావు" అంటూ ముడతలు పడిన చేతులతో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి చేతిని తాకేందుకు వృద్ధులు చూపిన ఆరాటం.. అక్కడి అనుబంధానికి అద్దం పట్టింది. కళ్లకు చికిత్సతో పాటు ఆప్యాయతను పంచుతున్న రాజన్నపై వృద్ధులు చూపిన అభిమానం ప్రత్యేకంగా కనిపించింది.

### తల్లి పేరుతో సేవా సంకల్పం

మునుగోడు నియోజకవర్గంలో కంటి సమస్యలతో ఎవరూ ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ పేరుతో ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 16 శిబిరాల్లో 12,306 మందికి కంటి పరీక్షలు, 2,673 మందికి ఉచిత ఆపరేషన్లు చేయించారు. మరో 5,522 మందికి కళ్లజోళ్లు అందించారు. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకరా కంటి ఆసుపత్రి సహకారంతో ఈ సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది.

### 17వ శిబిరానికి భారీ స్పందన

సంస్థాన్ నారాయణ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రాజ్‌గోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐదు కౌంటర్లలో పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులు, మహిళలను స్వయంగా పలకరించారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారికి "నేనున్నాను" అంటూ ధైర్యం చెప్పారు. రక్తపోటు పెరిగిన ఓ వృద్ధురాలిని గుర్తించి దగ్గరుండి వైద్య పరీక్షలు చేయించారు.




### 976 పరీక్షలు.. 183 ఆపరేషన్లు

17వ శిబిరంలో 976 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 183 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వారిలో 111 మందిని వెంటనే హైదరాబాద్‌లోని శంకరా కంటి ఆసుపత్రికి తరలించారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం కల్పించారు. వారు భోజనం చేశారా లేదా అన్న విషయాన్ని రాజ్‌గోపాల్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. కంటి చూపు కోసం వచ్చిన వృద్ధులకు వైద్య సేవలతో పాటు భరోసా ఇవ్వడం ఈ శిబిరానికి ప్రత్యేకతగా నిలిచింది. కళ్లలో వెలుగు నింపుతూ.. జీవితాల్లో నమ్మకం పెంచుతున్న సేవా కార్యక్రమంగా సుశీలమ్మ ఫౌండేషన్ శిబిరాలు కొనసాగుతున్నాయి.

# చెంపచెల్లుమనిపించాడు

### ప్రశ్నించినందుకు కాదు..
### వీడియో తీసినందుకు..!
### ఢిల్లీ మంత్రి పర్వేష్ రుబాబు





ఢిల్లీలోని తిలక్ నగర్‌లో ప్రజా పనుల శాఖ మంత్రి పర్వేష్ వర్మ రోడ్డు నిర్మాణ నాణ్యత పరిశీలనకు వెళ్లారు. అక్కడ ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ కొత్తగా వేసిన రోడ్డు నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చేతులతోనే రోడ్డు పెచ్చులు ఊడిపోతుండటాన్ని చూపి, బీజేపీ ప్రభుత్వం నాసిరకం పనులు చేస్తోందని ఆరోపించారు. 15 గంటలు కూడా నిలవని ఈ రోడ్డు వల్ల ప్రజాధనం వృథా అవుతోందని విమర్శించారు. ఈ ఆరోపణలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఆప్ ప్రభుత్వం 15 ఏళ్లలో చేయని అభివృద్ధిని తాము చేస్తున్నామని పర్వేష్ వర్మ గట్టిగా తిప్పికొట్టారు. నాయకుల మధ్య వాదనలు పెరగడంతో వాతావరణం క్షణాల్లో వేడెక్కింది. మాటల యుద్ధం ముదిరి పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, మంత్రి పర్యటనను అర్ధాంతరంగా ముగించుకొని అక్కడి నుంచి వెనుతిరిగేందుకు ప్రయత్నించారు. మంత్రి వెళ్తుండగా ఆప్ ఎమ్మెల్యే పీఏ సాహిబ్ సింగ్ ఫేస్‌బుక్ లైవ్ ద్వారా సంభాషణను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. కెమెరా వైపు చూసిన మంత్రి తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. తన ఎడమచేత్తో ఫోన్‌ను లాక్కొని, కుడిచేత్తో సదరు వ్యక్తి ముఖంపై గట్టిగా కొట్టారు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దాడికి గురైన వ్యక్తి మంత్రిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మంత్రిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తన కుటుంబ సభ్యులను అసభ్యకర పదజాలంతో దూషించడం వల్లే ఆగ్రహంతో స్పందించానని మంత్రి తన చర్యను సమర్థించుకున్నారు. ఈ సంఘటన ఢిల్లీ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించింది.

### మంత్రి వర్మ తీరుపై ఆప్ నిరసన

**కేసు నమోదు చేయాలంటూ ఆందోళన**

ఢిల్లీలోని తిలక్ నగర్ లో మంత్రి పర్వేష్ వర్మ దాడి ఉదంతం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పక్కా ఆధారాలు ఉన్నప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయడంలేదని ఆప్ నాయకులు రోడ్డెక్కారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ నేతృత్వంలో కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. బాధ్యుడైన మంత్రిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన సమయంలో ఎస్ హెచ్‌ఓ ప్రత్యక్షంగా ఉన్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సౌరభ్ భరద్వాజ్ మండిపడ్డారు. అన్ని ఆధారాలు సోషల్ మీడియాలో అందుబాటులో ఉన్నాయని వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు.

# సచివాలయ ఉద్యోగులపై లాఠీచార్జ

### శాంతియుత నిరసనపై దాడి దారుణం
### ఖండించిన వైసీపీ అధినేత జగన్





వార్డు సచివాలయ ఉద్యోగులపై పోలీసుల లాఠీచార్జ్ ఘటనను వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. సమస్యలపై చర్చించకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీలు ప్రయోగించడం దారుణమని ఆరోపించారు. మహిళా ఉద్యోగులను కూడా గాయపరిచేలా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాకు వస్తున్న వారిని అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, సస్పెన్షన్లు విధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని జగన్ విమర్శించారు. ఐఆర్, పీఆర్సీ అమలు కాలేదని మరియు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. ఉద్యోగుల బకాయిలు దాదాపు రూ.40 వేల కోట్లకు చేరాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు డీఏల చెల్లింపులోనూ జాప్యం జరిగిందని, ఆర్థిక హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు.

**సచివాలయ వ్యవస్థపై పెరిగిన పనిభారం**

తమ ప్రభుత్వంలో 1.34 లక్షల శాశ్వత ఉద్యోగాలు, 2.6 లక్షల వాలంటీర్ వ్యవస్థతో సేవలు అందించామని తెలిపారు. రేషనలైజేషన్ పేరుతో సచివాలయ వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్ల బాధ్యతలను సచివాలయ సిబ్బందిపై మోపడం వల్ల వారిపై తీవ్ర పనిభారం పెరిగిందని పేర్కొన్నారు. ఒత్తిడితో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయ విచారణ మరియు క్షమాపణ డిమాండ్లాఠీచార్జ్ ఘటనపై తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని, ఉద్యోగులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విధించిన సస్పెన్షన్లు బేషరతుగా ఎత్తివేయాలని కోరారు. మరో రెండున్నరేళ్లలో తమ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# 'స్కిల్ స్కామ్': వాళ్ళ ఇద్దరి పంచాయితీ కాదు గదా!



ఏపీలో జరిగింది అని చెబుతున్న 'స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కామ్' కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ పాత సంగతి. 'ఆ అరెస్ట్ కు మూడేళ్లు' అంటూ... '9/11 యూఎస్ ట్విన్ టవర్స్' తరహాలో ఈ నెల మొదట్లో 'సోషల్ మీడియా'లో కథనాలు వస్తే, వాటి ప్రజా ప్రయోజనం అర్థం కాదు. పైగా విభజనే ఒక 'పనిష్మెంట్' అనుకుంటే, మళ్ళీ "మేము మీ పాల పడ్డావేమీ స్వామీ..?" అని ఏపీ ప్రజలు అక్కడి రెండు పార్టీల తీరుతో విస్తుపోవలసి వస్తున్నది. ఆ పార్టీల ధోరణి చూసి, అస్సలు రాష్ట్ర ప్రజల మానసిక పరిపక్వతను, ఏ స్థాయిలో ఉంచాలని మీరు అనుకుంటున్నారని అటు టీడీపీ, ఇటు వైఎస్ఆర్సీపీ ఇద్దరినీ బహిరంగంగా నిలదీయక తప్పడం లేదు. అంతేనా.. మేలు చేస్తున్నాము అనుకుని, ఆ 'మీడియా' చేస్తున్న హాని వారికే అర్థం కాక పోవడం ఇందులోని విషాదం. ఈ పార్టీల ప్రభుత్వాలు, వారిని సమర్థించే 'మీడియా' రెండూ అలాగే ఉంటే, అందుకు తగినట్టుగానే ప్రజలు ఉన్నారు. బెంగుళూరులో స్థిరపడిన తెలుగు సాహితీ ప్రముఖుడు ఒకరు 'తెలంగాణ' ఏర్పడిన కొత్తలో నన్ను ఇలా అడిగారు "మీరు పౌరసమాజం అని రాస్తుంటారు, అస్సలు ఏపీలో పౌర సమాజం ఎక్కడ ఉంది...?" అన్నారాయన.

ఇదే మాటను పదిహేను ఏళ్ల తర్వాత కూడా మళ్ళీ వినాల్సి వచ్చింది. ఏ ఎనభై దశకంలోనో ఏపీ నుంచి హైదరాబాద్ కు వెళ్ళి స్థిరపడి 'ఇండాలజీ' పై పలు గ్రంథ రచనలు చేస్తున్న మరో ప్రముఖుడు 2026 సెప్టెంబర్ లో కూడా ఇదే మాట అడిగారు! ఏపీలో 'మీడియా' ప్రభావం ఎక్కువ కావొచ్చు. విభజన తర్వాత ఏపీలో మిగిలిన రెండు పార్టీలకు వారి ఎలక్షన్ రాజకీయాలే ముఖ్యం కావొచ్చు. కానీ అవేవీ పట్టని పౌర సమాజంలో మంచీచెడు విచక్షణ తెలిసిన మధ్యతరగతి అలోచనపరులు ఉంటారు కదా. వాళ్ళకు అయినా ఈ 'స్కాము'లో 'అరెస్ట్'తో పనిలేని వాస్తవిక దృష్టి దేశంలో కొత్తగా ఏర్పడిన ఆ 'కార్పొరేషన్' విషయంగా ఎంతోకొంత ఉండాలి కదా, మరది ఏమైంది?

తెలంగాణ నుంచి విడిపోయిన తర్వాత కొత్తగా ఈ 'స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్' ఎందుకు వచ్చింది? ఈ పదేళ్ళలో దానితో ఏమయింది? కాకపోతే ఎందుకు కాలేదు? ప్రస్తుత దాని 'స్టేటస్' ఏమిటి? ఇటువంటి సమాచార స్పృహను ప్రజలకు కలిగించాల్సిన 'మీడియా' ఆ అరెస్టుకు మూడేళ్లు అంటూ ఆ ఇద్దరు నాయకుల్లో ఎవరు 'కరెక్ట్' వద్ద ఈ చర్చను ఇక్కడి ప్రజల ఆలోచనను ఆపడం అంటే, అది మన సమాజ భావదారిద్రం పట్ల ఈ 'మీడియా' చూసే చిన్నచూపు కాదూ? జరిగింది ఏమిటి? రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నకాలంలో 1985లో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఏర్పడడంతో, విద్యను ఉపాధి కేంద్రిత దృష్టితో చూడడం మొదలయింది. అలా తొలి మానవ వనరుల శాఖ మంత్రి పి.వి. నరసింహా రావు ఆ తర్వాత ప్రధానమంత్రి అయ్యాక, 1991లో మొదలైన ఆర్థిక సంస్కరణల లోమన 'మానవ వనరుల' దృష్టికి ద్రవరూపం ఏర్పడి, అన్నిఅభివృద్ధిసంక్షేమ రంగాల్లోకి అది ప్రవహించడం మొదలయింది. ఇప్పటి మాదిరిగా 'న్యూ ఎడ్యుకేషన్ పాలసీ' అని గానీ, ప్రతిదాని ముందు 'ప్రధాన్ మంత్రి...' అంటూ 'పబ్లిసిటీ ఫోకస్' గానీ లేకుండానే అప్పట్లో ఈ పని మొదలయింది.

ఈ దశలోనే పట్టణాభివృద్ధి, విద్యుత్తు, కమ్యూనికేషన్స్, పారిశ్రామిక, ఇరిగేషన్ రంగాల్లో 'ఇంజనీరింగ్' విద్య అవసరం బాగా పెరిగింది. దాంతో మానవ వనరుల అవసరాన్ని 'డిమాండ్ సప్లయ్' దృష్టితో చూడడం మొదలయింది. దాంతో కొత్త ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చి అవి లాభసాటి వ్యాపారంగా మారడంతో ఆ కోర్సుల్లోకి ప్రవేశం ఖరీదు అయింది. దాంతో 2000 నాటికి 'క్యాంపస్ సెలక్షన్' కొలమానంగా ఇంజనీరింగ్ కాలేజీలను ఎంపిక చేసుకుని పిల్లల్ని చేర్చడం మొదలయింది. తెలుగువాళ్లకు ఇది బాగా తెలుసు, చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక రాజకీయంగా తనవాళ్లకు పునరావాసం ఇవ్వలేకపోతే, వాళ్ళకు ఒక 'ఇంజినీరింగ్ కాలేజి'కి పర్మిషన్ ఇచ్చేవాడు. అలా వాటి సంఖ్య పెరిగితే, ఆ తర్వాత డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి 'ఫీజ్ రీఇంబర్స్మెంట్' ఇచ్చి, ఆ కాలేజీలకు 'డిమాండ్' పెంచారు. అయితే, దానివల్ల పెద్ద ఎత్తున అన్ని ఆర్థిక స్థాయిల్లోని పిల్లలు ఇంజనీరింగ్ చదివి అప్పట్లో దేశ విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందారు.

డా. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి అయ్యాక, ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ అంటే ఆర్థిక సంస్కరణల ఫలాలు మాత్రమే మావి అంటే కుదరదని, ఉపాధి కల్పనలో 'ప్రైవేట్ సెక్టార్' సింహభాగం బాధ్యతను తీసుకోవాలసిందే అనే 'లైన్' తీసుకున్నారు. కలకత్తాలో 12 జనవరి 2005న జరిగిన 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ' భాగస్వామ్య వేదికపై ప్రధాని సింగ్ ఆ విషయం బహిరంగంగా చెప్పారు. కానీ సాంకేతిక విద్య 'మార్కెట్' ప్రతిపాదికగా మారాక, ఉద్యోగ అవకాశాలు 'ఫస్ట్‌కమ్‌ఫస్ట్' వడ్డన అయింది. 'డిగ్రీ ప్లస్ స్కిల్' ప్రాధాన్యంగా మారింది. ఇంజనీరింగ్ డిగ్రీ చాలదు ఎం.బి.ఏ., ఎం.టెక్., తప్పనిసరి అని; కాదు అమెరికా ఎం.ఎస్., ఉండాలి అనే డిమాండ్లు ఉద్యోగ మార్కెట్లో పెరిగాయి. అది అందరికీ సాధ్యమయ్యేది కాక, ఈ పోటీలోకి ఆలస్యంగా వచ్చిన అంతంత మాత్రపు చదువులున్న పేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చే పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. 'యూపీఏ' ప్రభుత్వం 'నరేగా' గ్రామీణ ఉపాధి హామీ చట్టంతో పాటు పలు హక్కుల చట్టాలు తెచ్చింది.

ఆ తర్వాత 2008 లో 'నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్' ను (ఎన్.ఎస్.డి.ఎస్) కంపెనీస్ యాక్ట్ 1956 సెక్షన్ 25 పరిధిలో 'పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్'తో భారత ప్రభుత్వం 49% ప్రైవేట్ సెక్టార్ 51% షేర్ హోల్డింగ్ తో అమలులోకి తెచ్చింది. జాబ్ మార్కెట్ అవసరాలకు తగిన 'స్కిల్ బ్యాంక్' తయారీ దీని లక్ష్యం. దీనికి నోడల్ ఏజెన్సీ గా ఎన్.ఎస్.డి.ఎస్. ఉంటూ ప్రైవేట్ సెక్టార్ ద్వారా స్వల్పకాల నైపుణ్యాభివృద్ధి కోర్సులు నేర్పడానికి ఇది రంగం సిద్ధం చేసింది. ఆ కాలంలో ఉమ్మడి ఏపీలో 2009 తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు ఎటువంటివో తెలిసిందే. అయితే రాష్ట్ర విభజన తర్వాత 'ఎన్డీఏ' ప్రభుత్వం విడుదల చేసిన దేశ 'నైపుణ్యాభివృద్ధి పాలసీ2015' ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి "మనదేశ జనాభాలో ఉన్నది 54 శాతం మంది 25 ఏళ్ల వయస్సు యువత. అయితే, రాబోయే 20 ఏళ్లలో ప్రపంచ పారిశ్రామిక రంగంలో నైపుణ్య శ్రామికుల అవసరత 4 శాతం తగ్గుతుంది, కానీ ఇండియాలో అది 32 శాతం పెరుగుతుంది. కనుక, రాబోయే పాతికేళ్లలో ఈ యువతకు ఉపాధి కల్పనకు అవసరమైన నైపుణ్యాలు పెంచడానికి పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమం అవసరం అవుతుంది"

**– జాన్ సన్ చోరగుడి**



# బ్యాంకు సమ్మెకు తాత్కాలిక బ్రేక్!

**చివరి నిమిషంలో కీలక ఒప్పందం**

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు జరగాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా పడింది. ఆదివారం రాత్రి యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ), ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఏబీఏ) మధ్య జరిగిన చర్చల తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. దాదాపు 8 లక్షల మంది బ్యాంకు అధికారులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాల్సి ఉండగా, దేశవ్యాప్తంగా 1.81 లక్షలకు పైగా బ్యాంకు శాఖలపై ప్రభావం పడే అవకాశం ఉండేది. సమ్మె వాయిదాతో లక్షలాది ఖాతాదారులకు తక్షణ ఊరట లభించింది.ఐదు రోజుల బ్యాంకింగ్ పై కమిటీచర్చల్లో భాగంగా అన్ని శనివారాలను బ్యాంకు సెలవులుగా మార్చే అంశంపై ఐబీఏ యూఎఫ్ బీయూ సంయుక్త కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కమిటీ అన్ని వర్గాలతో చర్చించి పరిష్కార మార్గాలను పరిశీలించనుంది. స్కేల్ 4, ఆపై స్థాయి అధికారులకు సంబంధించిన పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకం మార్పులపై కూడా చర్చలు ప్రారంభించనున్నారు. 2024 మార్చి 8న నమోదైన ఇతర పెండింగ్ అంశాలను కూడా త్వరగా పరిష్కరించేందుకు చర్చించాలని ఇరు వర్గాలు అంగీకరించాయి.రెండు ప్రధాన డిమాండ్లపై పోరాటంబ్యాంకు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో వారానికి ఐదు రోజుల పని విధానం కీలకంగా ఉంది. అన్ని శనివారాలకు సెలవు కల్పించే ప్రతిపాదనపై 2024లో IBA సూత్రప్రాయంగా అంగీకరించినా, తుది అనుమతి పెండింగ్ లో ఉందని యూనియన్లు చెబుతున్నాయి. మరోవైపు స్కేల్ 4, అంతకంటే పై స్థాయి అధికారులకు పనితీరు ఆధారంగా అధిక పీఎల్ఐ లభించే విధానం పట్ల యూనియన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.చర్చలతో సమ్మెకు విరామంఈ ఒప్పందాల నేపథ్యంలో ప్రస్తుత నిరసనలు, సమ్మెను యూఎఫ్ బీయూ తాత్కాలికంగా విరమించింది. సమ్మె కారణంగా వరుస సెలవులతో ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు చేపట్టింది. సెప్టెంబర్ 27న ప్రభుత్వ రంగ, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను తెరిచి ఉంచారు. తాజా చర్చలతో ఉద్యోగుల డిమాండ్లపై చర్చలకు కొత్త మార్గం ఏర్పడింది.



2022 నుంచి 2026 జూలై 12 వరకు ఎన్నికలు, ఉప ఎన్నికల తర్వాత తమకు గెలుపు అందించిన పార్టీలను మార్చిన సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలపై అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ కీలక అధ్యయనం విడుదల చేశాయి. సెప్టెంబర్ 24న విడుదలైన ఈ నివేదికలో మొత్తం 111 మంది ప్రజాప్రతినిధులు పార్టీలు మార్చినట్లు నమోదు చేశారు. వీరిలో 26 మంది లోక్‌సభ ఎంపీలు, 7 మంది రాజ్యసభ ఎంపీలు, 78 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్య సాధారణ రాజకీయ వలసల లెక్క మాత్రమే కాదు. గెలిచిన తర్వాత రాజకీయ స్థానం మార్చుకున్న ప్రజాప్రతినిధులపై రూపొందించిన ప్రత్యేక అధ్యయనం కావడం దీని ప్రాధాన్యత. 111 కేసులను ADR నాలుగు రకాలుగా విభజించింది. ఒకటి సభ సభ్యత్వం కొనసాగిస్తూ మరో పార్టీలో చేరిన వ్యక్తిగత పార్టీ మార్పు. రెండోది ఒక పార్టీ లేదా దాని శాసన విభాగం మరో పార్టీలో విలీనమైన సందర్భం. మూడోది పదవికి రాజీనామా చేసి కొత్త పార్టీ నుంచి ఉప ఎన్నికలో పోటీ చేసి గెలిచిన సందర్భం. నాలుగోది అనర్హత తర్వాత మరో పార్టీ నుంచి ఉప ఎన్నికలో గెలిచిన సందర్భం. అందువల్ల ఈ 111 కేసులను మొత్తం ఒకే రకమైన ఫిరాయింపులుగా చూడకూడదని నివేదిక స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా అధికార మార్పులు, పార్టీ విలీనాలు, ఉప ఎన్నికలు ఈ లెక్కలో కీలక పాత్ర పోషించాయి. ఈ విశ్లేషణలో 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. అయితే దేశవ్యాప్తంగా పార్టీ మార్పులపై క్రమబద్ధంగా అందుబాటులో ఉన్న అధికారిక డేటా లేకపోవడంతో ఈ జాబితా సంపూర్ణం కాకపోవచ్చునిల ఏడీఆర్ పేర్కొంది. ఈ అధ్యయనం ఎన్నికల తర్వాత శాసనసభల్లో ఏర్పడే కొత్త సమీకరణాలను అర్థం చేసుకునే ఆధారాన్ని ఇస్తోంది. పార్టీ మార్పు జరిగిన విధానం, సభ్యుడు కొనసాగిన స్థానం, తిరిగి ఎన్నికయ్యాడా అనే వివరాలను విడిగా చూడటం అవసరం. ఏడీఆర్ ఈ తేడాలను గుర్తించి వర్గీకరించడం ద్వారా గణాంకాలకు సందర్భాన్ని జోడించింది.

# సిగ్గూ..ఎగ్గూ లేదు..

## మానం అభిమానం అంతకన్నా లేదు



- ◆ డ్రస్ మార్చినంత తేలిగ్గా పార్టీ మార్చేస్తున్నారు
- ◆ పార్టీ మారడానికి డబ్బు, అధికారమే కారణమా?

**బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై ఏడీఆర్ రిపోర్ట్**

**• ఎవరి నుంచి ఎవరికి రాజకీయ వలస**

పార్టీ వారీగా చూస్తే ప్రజాప్రతినిధులు బయటకు వెళ్లిన పార్టీలలో ఎన్‌డీపీపీ 25 మందితో మొదటి స్థానంలో ఉంది. తర్వాత ఏఐటీసీ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి 19 మంది పార్టీ మారారు. బీఆర్ఎస్ నుంచి 9 మంది, ఆప్ నుంచి 7గురు, ఎన్సీపీ నుంచి 7 గురు, ఉద్ధవ్ బాలాసాహెబ్ థాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి 6 గురు, జేడీయూ నుంచి 5 మంది, ఎన్‌పీపీ నుంచి 4 గురు పార్టీ ఫిరాయించినట్టు ఏడీఆర్ లెక్కలు చెబుతున్నాయి. ఎన్‌డీపీపీ, ఏఐటీసీ, కాంగ్రెస్ నుంచి వెళ్లిన 64 మంది మొత్తం ఫిరాయింపులే 58 శాతం ఉండటం, ఈ అధ్యయనంలో ప్రత్యేకంగా కనిపిస్తోంది. తెలంగాణలో తొమ్మిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు నమోదు కావడం రాష్ట్ర రాజకీయ పరిణామాలకూ ప్రాధాన్యం ఇస్తోంది. అయితే ఈ సంఖ్యలు పార్టీ బలానికి లేదా బలహీనతకు తుది నిర్ధారణ కావు. ఒక్కో కేసులో కారణాలు, పార్టీ అంతర్గత పరిణామాలు, విలీన ప్రక్రియ వేర్వేరుగా ఉండవచ్చు. రాష్ట్రాల వారీగా చూస్తే నాగాలాండ్ 32 నెంబర్‌తో ముందుంది. పశ్చిమ బెంగాల్‌లో 20, తెలంగాణలో 9, గోవా, పంజాబ్‌లో చెరో 8 కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో నమోదైన తొమ్మిది కేసులూ బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు సంబంధించినవిగా నివేదిక చెబుతోంది. రాష్ట్రాల లెక్కలో పార్టీ మార్పులు ఒక్క ప్రాంతానికే పరిమితం కాలేదనే విషయం స్పష్టమవుతోంది. పార్లమెంట్ స్థాయిలో 26 లోక్‌సభ సభ్యులు, 7 రాజ్యసభ సభ్యులు పార్టీలు మారారు. మొత్తం 543 లోక్‌సభ స్థానాల పరిధిలో 26 మంది అంటే సుమారు 5 శాతం. 233 రాజ్యసభ సభ్యులలో 7 మంది అంటే సుమారు 3 శాతం. 4,100 మంది ఎమ్మెల్యేలలో 78 మంది అంటే సుమారు 2 శాతం. ఈ శాతాలు మొత్తం సభల పరిమాణంతో పోల్చిన నిష్పత్తులు మాత్రమే. వాటిని దేశ రాజకీయాల్లో పార్టీ మార్పుల మొత్తం పరిమాణానికి తుది కొలమానంగా చూడాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ గెలిచిన తర్వాత కూడా రాజకీయ అనుబంధాలు మారుతున్నాయనే ధోరణిని ఈ గణాంకాలు స్పష్టంగా చూపిస్తున్నాయి.

**• బీజేపీ వైపు వెళ్లిన 29 మంది**

111 మంది పార్టీ మారిన ప్రజాప్రతినిధుల్లో 29 మంది బీజేపీలో చేరారు, అంటే 26 శాతం. ఈ జాబితాలో బీజేపీలోకి చేరినవారిలో 7 మంది రాజ్యసభ సభ్యులు, 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఏడీఆర్ డేటా ప్రకారం ఈ ఏడుగురు రాజ్యసభ సభ్యులంతా గతంలో ఆప్ నుంచి ఎన్నికైనవారే. స్వాతి మలివాల్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, రాఘవ్ చద్దా, సందీప్ కుమార్ పాఠక్, విక్రమ్‌జీత్ సింగ్ సహ్నీ, రాజిందర్ గుప్తా పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. ఎమ్మెల్యేలలో గోవా కాంగ్రెస్ నుంచి 8 మంది, గుజరాత్ కాంగ్రెస్ నుంచి 4 మంది, హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ నుంచి 2 మంది ఉన్నారు. మణిపూర్‌కు చెందిన జేడీయూ ఎమ్మెల్యేలు 5గురు బీజేపీలో చేరినట్లు నివేదిక నమోదు చేసింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ పాండే, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్మలా సప్రే కూడా ఈ జాబితాలో ఉన్నారు. కర్ణాటకకు చెందిన గాలి జనార్దన్ రెడ్డి పార్టీ అయిన కళ్యాణ రాజ్య ప్రగతి పక్షం బీజేపీలో విలీనమైన ఘటన కూడా ఇందులో చేర్చారు. గుజరాత్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సి.జె. చావ్డా, అర్జున్ మోధ్వాడియా, అరవింద్ లదానీ, చిరాగ్ పటేల్ రాజీనామా చేసి బీజేపీలో చేరిన తర్వాత ఉప ఎన్నికల్లో పోటీ చేసినట్లు ఏడీఆర్ తెలిపింది. ఇక్కడ మరో ముఖ్య అంశం ఉంది. బీజేపీలో చేరిన 29 మందిలో ఒక్క లోక్‌సభ ఎంపీ కూడా లేరు. అంటే ఈ అధ్యయనంలో బీజేపీకి వచ్చిన 29 మంది ప్రధానంగా రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర ఎమ్మెల్యేలు మాత్రమే. ఈ వివరాలు పార్టీ మార్పుల స్వభావం, సభల వారీగా ఉన్న తేడాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. రాజ్యసభ సభ్యుల విషయంలో కూడా ఈ గణాంకాలు ఆసక్తి కలిగిస్తున్నాయి. బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఆప్ నుంచి ఎన్నికైనవారే. అంటే బీజేపీలో చేరిన మొత్తం 29 మందిలో గణనీయమైన భాగం రాజ్యసభ నుంచి వచ్చినవారే. ఎమ్మెల్యేలలో మాత్రం పలు రాష్ట్రాల నుంచి సభ్యులు ఉన్నారు. గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక నుంచి నమోదైన కేసులు పార్టీ మార్పుల భౌగోళిక విస్తృతిని చూపిస్తున్నాయి.

**• ఎన్‌పీఎఫ్‌కు 32 మంది చేరిన నేపథ్యం**

పార్టీ మారిన వారిని స్వీకరించిన పార్టీల జాబితాలో నాగా పీపుల్స్ ఫ్రంట్ 32 మందితో మొదటి స్థానంలో ఉంది. అయితే ఈ 32 మంది వ్యక్తిగతంగా ఒక్కొక్కరుగా పార్టీ విడిచి వెళ్లిన కేసులుగా చూడటం సరైంది కాదు. 2025లో నాగాలాండ్‌లో జరిగిన ఎన్‌డీపీపీఎన్‌పీఎఫ్ విలీనం కారణంగా ఈ సంఖ్య భారీగా పెరిగింది. ఏడీఆర్ ప్రకారం ఎన్‌డీపీపీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు విలీనం తర్వాత ఎన్‌పీఎఫ్‌లోకి వెళ్లారు. నాగాలాండ్ అసెంబ్లీలో మొత్తం 60 స్థానాలు ఉన్నాయి. అప్పట్లో ఎన్‌డీపీపీకి 32 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ఎన్‌పీఎఫ్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. ముఖ్యమంత్రి నీఫియు రియో నేతృత్వంలోని ఎన్‌డీపీపీ, బీజేపీ కలిసి ప్రభుత్వం నడిపాయి. రాష్ట్ర రాజకీయాల్లో ప్రతిపక్షం లేకుండా పోయింది. దేశ చరిత్రలోనే ఇదో రికార్డ్ అని ఏడీఆర్ అభిప్రాయపడింది. ఎన్‌డీపీపీ, ఎన్‌పీఎఫ్ విలీనం తర్వాత నీఫియు రియో, ఎన్‌పీఎఫ్ శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. విలీనం ఒక బలమైన ప్రాంతీయ పార్టీని నిర్మించడంతో పాటు నాగాలాండ్ ఆకాంక్షలకు ప్రాతినిధ్యం ఇవ్వడం, దీర్ఘకాలిక రాజకీయ సమస్యకు పరిష్కారం కోసం సమష్టి శక్తిని పెంచడం లక్ష్యంగా జరిగిందని సీఎం రియో చెప్పడం విడ్డూరాల్లోకెల్ల విడ్డూరం. అందుకే ఎన్‌పీఎఫ్‌లోకి వచ్చిన 32 మంది సంఖ్యను బీజేపీలోకి వచ్చిన 29 మందితో నేరుగా సమానమైన వ్యక్తిగత ఫిరాయింపులుగా పోల్చడం సరైనది కాదు. నాగాలాండ్ ఉదాహరణ ఈ వ్యత్యాసాన్ని స్పష్టంగా చూపిస్తుంది. అక్కడి 32 మంది ప్రజా ప్రతినిధులు, వ్యక్తిగత ఫిరాయింపుల సాధారణ నమూనా కాదు. పెద్ద స్థాయి పార్టీ విలీనం కారణంగా శాసనసభా బలగం ఒకే రాజకీయ వేదికకు మారింది. పశ్చిమ బెంగాల్‌లోని 20 లోక్‌సభ సభ్యుల ఎన్‌సీపీఐ విలీనం కూడా ప్రత్యేక సందర్భమే. ఈ రెండు పరిణామాల నేపథ్యాన్ని గుర్తుంచుకున్నప్పుడే పార్టీ వారీ గణాంకాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చు. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏఐటీసీ నుంచి ఎన్నికైన 20 మంది లోక్‌సభ సభ్యులు ఎన్‌సీపీఐలో విలీనమైనట్టు ప్రకటించారు. జూన్ 14న వారు ఎన్‌సీపీఐతో విలీనాన్ని ప్రకటిస్తూ లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు ప్రకటించారు. ఈ విలీనం అంశం లోక్‌సభ స్పీకర్ పరిశీలనలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఎన్‌సీపీఐకి ఈ పరిణామానికి ముందు జాతీయ స్థాయిలో పెద్ద రాజకీయ ఉనికి లేదు. 2023 త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తొలిసారి పోటీ చేసి ఒక్క సీటు కూడా గెలవలేదు. అయినప్పటికీ ఈ 20 మంది ఎంపీల విలీనం కారణంగా.. ఆ పార్టీ 111 మంది పార్టీ మారిన ప్రజాప్రతినిధుల్లో 20 మందిని స్వీకరించిన పార్టీగా 18 శాతంతో నిలిచింది. ఈ మార్పు చూసి జనం ఎలా నవ్వాలో కూడా అర్థం కాని దుస్థితి.

**• ఫిరాయింపుల చట్టంపై మళ్లీ చర్చ**

ఏడీఆర్ లెక్కల్లో మరో ముఖ్యమైన అంశం పార్టీ మార్పుల రూపం. ప్రతి కేసు నేరుగా ఒక ఎమ్మెల్యే పార్టీ మారిన ఘటన కాదు. కొన్నింటిలో పార్టీ విలీనం ఉంది. మరికొన్నింటిలో ప్రజాప్రతినిధి ముందుగా రాజీనామా చేసి, కొత్త పార్టీ నుంచి ఉప ఎన్నికలో పోటీ చేసి గెలిచారు. ఇంకొన్ని సందర్భాల్లో పదో షెడ్యూల్ కింద అనర్హతకు గురైన తర్వాత మరో పార్టీ నుంచి తిరిగి ఎన్నికయ్యారు. భారత రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ పార్టీ ఫిరాయింపులపై నియంత్రణకు ప్రధాన చట్టపరమైన వ్యవస్థ. పార్టీ మార్పుల సందర్భంలో రెండు మూడొంతుల సభ్యులతో జరిగే విలీనానికి చట్టంలో ప్రత్యేక మినహాయింపు ఉంది. ఈ నేపథ్యంలో ఏడీఆర్ ఫిరాయింపులపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని స్పీకర్, చైర్మన్ స్థాయి నుంచి మార్చాలని సూచించింది. ఎంపీల విషయంలో రాష్ట్రపతి, ఎమ్మెల్యేల విషయంలో గవర్నర్ ఎన్నికల సంఘం సలహా ఆధారంగా అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే విధానాన్ని పరిశీలించాలని కోరింది. అలాగే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట కాలపరిమితి ఉండాలని సూచించింది. పార్టీ మారిన సభ్యులకు తిరిగి ప్రజా పదవులు చేపట్టడంపై కూడా పరిమితులు విధించాలని అభిప్రాయపడింది. ఈ సూచనల వెనుక ఉద్దేశం రాజకీయ పార్టీ మార్పులపై నిర్ణయాలు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకుండా ఒక స్పష్టమైన ప్రక్రియ ఉండాలన్నదే. ఏడీఆర్ ప్రతిపాదనలు... అమలు చేయాలంటే రాజ్యాంగ, చట్టపరమైన మార్పులపై రాజకీయ, న్యాయ ప్రక్రియ అవసరం. ప్రజాప్రతినిధుల పార్టీ మార్పులు ప్రభుత్వాల స్థిరత్వాన్ని ప్రభావితం చేసే సందర్భాలు ఉన్నాయని ఏడీఆర్ విశ్లేషణలో పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో ఇటీవలి ప్రభుత్వ పతనాలకు ఎమ్మెల్యేల ఫిరాయింపులు కారణమయ్యాయని కూడా నివేదిక గుర్తుచేసింది. ముఖ్యంగా అనర్హత పిటిషన్లపై నిర్ణయం ఆలస్యం అయితే పార్టీ మార్పులపై చట్టపరమైన స్పష్టత కూడా ఆలస్యం కావచ్చన్నది ఏడీఆర్ తెలిపింది. ఎన్నికల సంఘం సలహా ఆధారంగా నిర్ణయం తీసుకునే విధానం ఉంటే ప్రక్రియలో ఏకరీతి వస్తుందని ఏడీఆర్ అభిప్రాయపడింది. దీనిపై రాజ్యాంగ నిపుణులు, రాజకీయ పార్టీలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చు. కాబట్టి ఏడీఆర్ సూచనలను తుది పరిష్కారంగా కాకుండా సంస్కరణలపై చర్చకు ప్రతిపాదనలుగా చూడాలి. ఎన్నికల తర్వాత పార్టీ మార్పులపై పారదర్శక సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండటం జవాబుదారీతనానికి కీలకం.













**• ప్రజా తీర్పు విలువపై ప్రశ్నలు**

ఈ 111 కేసుల గణాంకం ఎన్నికల్లో ఓటరు ఇచ్చిన తీర్పు తర్వాత జరిగే రాజకీయ పునర్వ్యవస్థీకరణపై మరో చర్చకు దారితీస్తోంది. ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలిచిన ప్రజాప్రతినిధి తర్వాత మరో రాజకీయ వేదికలోకి వెళ్లినప్పుడు ఓటరు ఇచ్చిన రాజకీయ మద్దతు ఎలా పరిగణించాలి అన్న ప్రశ్న ముందుకు వస్తుంది. అయితే ప్రతి పార్టీ మార్పుకు ఒకే కారణం ఉందని ఈ నివేదిక చెప్పడం లేదు. వ్యక్తిగత పార్టీ మార్పు, పార్టీ విలీనం, రాజీనామా తర్వాత ఉప ఎన్నిక, అనర్హత తర్వాత తిరిగి ఎన్నిక వంటి నాలుగు విభిన్న మార్గాలను ఏడీఆర్ వేరు చేసింది. అందువల్ల 111 సంఖ్యను ఒకే తరహా రాజకీయ ఫిరాయింపులుగా అర్థం చేసుకోవడం కంటే, ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న విభిన్న రాజకీయ పరిణామాల సమాహారంగా చూడటం అవసరం. ఎన్‌డీపీపీ నుంచి 25 మంది బయటకు వెళ్లడం, తృణముల్ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి 19 మంది వెళ్లడం ఈ ధోరణిలో ప్రధాన భాగం. మరోవైపు ఎన్‌పీఎఫ్‌కు 32 మంది, బీజేపీకి 29 మంది, ఎన్‌సీపీఐలోకి 20 మంది చేరడాన్ని ఆయా సందర్భాలను బట్టి చూడాల్సి ఉంటుంది. ఎన్‌పీఎఫ్, బీజేపీ, ఎన్‌సీపీఐ కలిసి 81 మంది, అంటే 73 శాతం మంది మారిన ప్రజాప్రతినిధులను స్వీకరించాయి. ఈ లెక్కలు ఏ పార్టీ రాజకీయంగా సరైనది, తప్పు అనే తీర్పు ఇవ్వవు. అవి కేవలం ఎన్నికల తర్వాత ప్రజాప్రతినిధుల రాజకీయ ప్రయాణంలో చోటుచేసుకున్న మార్పులను నమోదు చేస్తాయి. ఏడీఆర్ స్వయంగా కూడా ఈ జాబితా పూర్తిగా ఉండకపోవచ్చని స్పష్టం చేసింది. అధికారికంగా సమగ్రంగా నిర్వహించిన పార్టీ మార్పుల డేటాబేస్ అందుబాటులో లేకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. సెప్టెంబర్ 24న విడుదలైన ఈ నివేదికలోని వివరాలు పార్టీ మార్పులపై పారదర్శకమైన సమాచారం, స్పష్టమైన నియమాలు, నిర్ణయాలకు కాలపరిమితి అవసరంపై చర్చను ముందుకు తెస్తున్నాయి. చివరికి ప్రజాప్రతినిధి ఏ పార్టీలో ఉన్నా, ఎన్నికల సమయంలో ఓటరు ఇచ్చిన తీర్పు పట్ల జవాబుదారీతనం ఎలా కొనసాగాలి అన్నదే ఈ గణాంకాల నుంచి వెలువడుతున్న ప్రధాన ప్రజాస్వామ్య ప్రశ్న.



- సుప్రీం కోర్టుకు చేరుతున్న వినతులు
- సుమోటోగా విచారణకు పెరుగుతున్న డిమాండ్లు
- దేశ అత్యున్నత న్యాయస్థానానికి రెండు వేల మంది లేఖ
- ఎన్నికల సంఘంపై పెరుగుతున్న అనుమానాలతో ఉత్కంఠ
- తొలగింపుపై రాజ్యాంగం ఏం చెబుతోందన్నదే అసలు ప్రశ్న
- ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనకు ఇదే సమయమంటున్న ప్రజానీకం

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్.. సర్... ఎలక్ట్రానిక్ ఎన్నికల వ్యవస్థ నిర్వహణపై దేశవ్యాప్తంగా చర్చ ముదురుతోంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహార శైలిపై ప్రశ్నలు తలెత్తుతున్న వేళ, దేశంలోని 2,000 మందికి పైగా పౌరులు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను తక్షణం నిలిపివేయాలని, దాని చట్టబద్ధత, విధానపరమైన సమగ్రతపై స్వతంత్ర న్యాయ సమీక్ష జరిగే వరకు ఆ ప్రక్రియను రద్దు చేయాలని వారు కోరారు. ఎన్నికల సంఘం కార్యకలాపాలు, పరిపాలనా నిర్ణయాలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ ప్రారంభించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, పేర్ల పునరుద్ధరణ వంటి కీలక అంశాల్లో చట్టపరమైన ప్రక్రియను పక్కనపెట్టి మార్పులు జరిగాయన్న ఆరోపణలు పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కాబట్టి, దానిలో జరిగే ప్రతి మార్పుకు స్పష్టమైన కారణం, అధికారిక అనుమతి, పర్యవేక్షణ ఉండాలని వారు వాదిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటే దాని ప్రభావం కేవలం ఒక ఎన్నికతో ముగియదని, ప్రజాస్వామ్య సంస్థలపై దీర్ఘకాలిక అనుమానాలు ఏర్పడే ప్రమాదం ఉందని లేఖలో వారు హెచ్చరించారు. ఓటరు జాబితా తయారీ ప్రక్రియ చట్టబద్ధంగా సాగిందా అన్నది న్యాయపరంగా పరిశీలించాలని వారు కోరారు. కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరిగితే వివాదంలో ఉన్న అంశాలకు ఆధారాలతో సమాధానాలు లభిస్తాయన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఒకే విధమైన విధానం అమలైందా, స్థానిక అధికారులకు ఇచ్చిన అధికారాలు మార్చారా... అన్న ప్రశ్నలు కూడా పరిశీలనలోకి రావాలని వారు కోరుతున్నారు. ఇది జరిగితే భవిష్యత్తులో ఓటరు జాబితా సవరణలకు స్పష్టమైన ప్రమాణాలు ఏర్పడే అవకాశం ఉంటుంది.



# సుప్రీం కోర్టుపైనే భారం..

## సీఈసీని తొలగించాల్సిందే!

### • సీఈసీపై ఆరోపణలు.. సంఘంలోనే విభేదాల చర్చ

ఇటీవల వెలుగులోకి వచ్చిన నివేదికలు ఈ వివాదానికి మరో కోణాన్ని తెచ్చాయి. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశోధన ప్రకారం, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఆదేశాలపై లిఖితపూర్వక అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం6లో మార్పులు, ఓటర్ల పేర్ల తొలగింపు లేదా పునరుద్ధరణ, ఎన్నికల జాబితా నిర్వహణ సాఫ్ట్‌వేర్ మార్పులు, కొన్ని అప్పీళ్ల దాఖలు వంటి అంశాలపై తమకు సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నారని వారు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. ముఖ్యంగా ఓటర్ల డేటా నిర్వహణలో స్థానిక ఎన్నికల నమోదు అధికారుల పాత్రను తగ్గిస్తూ వ్యవస్థను కేంద్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆందోళనలు కూడా లేఖల్లో ఉన్నట్లు నివేదిక తెలిపింది. కొన్ని చర్యలను సంధు అనధికారికం, చట్టవిరుద్ధం అని పేర్కొన్నట్లు వార్తా కథనం వివరించింది. మరోవైపు ఎన్నికల సంఘం వర్గాలు మాత్రం సీఈసీతో సహా ముగ్గురు కమిషనర్ల ఆమోదంతోనే కీలక నిర్ణయాలు జరిగాయని, అంతర్గత చర్చలను సాధారణ నిర్ణయ ప్రక్రియలో భాగంగా చూడాలని స్పష్టం చేశాయి. మరోవైపు ఇద్దరు కమిషనర్ల లిఖితపూర్వక అభ్యంతరాల వివరాలు, అదే సమయంలో నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయన్న వాదన రెండు వైపులా విన్పిస్తోంది. ఈ రెండు వాదనల మధ్య అసలు వాస్తవం ఏంటో తెలుసుకోవడానికి పూర్తి పత్రాలు, నిర్ణయ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ మార్పుల అధికారిక రికార్డులు వెలుగులోకి రావడం కీలకంగా మారింది. ఇదే కారణంగా స్వతంత్ర దర్యాప్తు డిమాండ్ బలపడుతోంది. ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థలో ఇద్దరు సభ్యులు రాతపూర్వకంగా అభ్యంతరాలు నమోదు చేశారన్న వార్తే ఈ వ్యవహారానికి తీవ్రతను పెంచింది. సాధారణంగా కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. అయితే ఆ భిన్నాభిప్రాయాలు ఓటర్ల నమోదు, తొలగింపు, డేటా నియంత్రణ వంటి మూల బాధ్యతలకు సంబంధించినవైతే వాటి పరిష్కారం స్పష్టమవ్వాలన్న వాదన బలపడుతుంది. సెప్టెంబర్ 26న ముగ్గురు కమిషనర్లు సమావేశమై అంశాలపై వివరణ ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ సమావేశం తరువాత వచ్చిన అధికారిక స్పష్టీకరణలు వివాదంలోని ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ప్రయత్నంగా కనిపిస్తున్నా, లిఖితపూర్వక అభ్యంతరాల పూర్తి నేపథ్యం ప్రజలకు అందుబాటులోకి రావడం ప్రాధాన్యంగా ఉంటుంది.

### • ఈసీఐనెట్‌పై ప్రశ్నలు.. ఓటరు హక్కులపై ప్రభావం

బహిరంగ లేఖలో మరో ప్రధాన డిమాండ్ ఈసీఐనెట్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించినది. ఓటర్ల నమోదు, జాబితా నిర్వహణ వంటి పనులకు ఉపయోగించే డిజిటల్ వ్యవస్థలో ఎవరికెంత ప్రాప్యత ఉంది, ఏ స్థాయిలో మార్పులు చేయగలరు, స్థానిక ఎన్నికల నమోదు అధికారుల అధికారాలను ఏ మేరకు కొనసాగించారనే అంశాలపై స్వతంత్ర నిపుణుల కమిటీతో భద్రతా, చట్టపరమైన ఆడిట్ చేయాలని 2 వేల మంది లేఖలో కోరారు. సాఫ్ట్‌వేర్‌లో అనధికార మార్పులు జరిగాయా, సాంకేతిక లోపాల వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించారా... వ్యవస్థలో ఏర్పడిన లాక్‌లు లేదా ఇతర సమస్యల కారణంగా పేర్ల పునరుద్ధరణకు ఆటంకాలు వచ్చాయా అన్నది కూడా పరిశీలించాలని వారు కోరారు. సాంకేతిక వ్యవస్థలో చిన్న తప్పిదం కూడా ఒక పౌరుడి ఓటు హక్కుపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే డిజిటల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, బాధ్యత, ఆడిట్ ట్రైల్ అత్యంత అవసరం. లేఖలో సాంకేతిక సమస్యలు, సాఫ్ట్‌వేర్ లాక్‌లు లేదా అనధికార విధాన మార్పుల కారణంగా పేర్లు తొలగిపోయిన ఓటర్లను వెంటనే పునరుద్ధరించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల జాబితా తయారీ స్థానిక స్థాయిలో చట్టబద్ధ అధికారుల పర్యవేక్షణలో ఉండాలన్న రాజ్యాంగ, చట్టపరమైన వ్యవస్థను సాఫ్ట్‌వేర్ కేంద్రీకరణ బలహీనపరచకూడదన్నది వారి ప్రధాన వాదన. ఈ వివాదం అసలు ఒక సాఫ్ట్‌వేర్ సమస్య మాత్రమే కాదు. ఎవరు డేటాను మార్చగలరు, ఎవరి ఆదేశంతో మార్చగలరు, ఆ మార్పును తరువాత ఎలా గుర్తించగలరు అనే మూడు ప్రశ్నలు ప్రజాస్వామ్య ప్రక్రియకు కీలకం. ఓటరు పేరు తొలగించడం ఒక పరిపాలనా చర్యగా కనిపించినా, దాని వెనుక ఉన్న విధానం స్పష్టంగా లేకపోతే పౌరుడి హక్కు, ఎన్నికల విశ్వసనీయత రెండూ ప్రశ్నార్థకమవుతాయి. అందుకే న్యాయపరమైన పరిశీలనతో పాటు సాంకేతిక ఫోరెన్సిక్ ఆడిట్ అవసరమన్న వాదన ముందుకొస్తోంది. ఈసీఐనెట్ వంటి వ్యవస్థలో కేంద్రీకరణ జరిగితే దాని వల్ల వేగం పెరగవచ్చు, నిర్వహణ సులభం కావచ్చు. కానీ ఎన్నికల డేటా విషయంలో వేగం కంటే నియంత్రణ ఎవరి చేతిలో ఉంది అన్నదే కీలకం. ఒక అధికారి నమోదు చేసిన మార్పును మరొక స్థాయి అధికారి తనిఖీ చేయగలగాలి. మార్పు చేసిన వ్యక్తి, సమయం, కారణం, అనుమతి అన్నీ ఆటోమేటిక్‌గా నమోదు కావాలి. సాఫ్ట్‌వేర్ కోడ్ లేదా డేటాబేస్‌లో మార్పులు జరిగితే స్వతంత్ర ఆడిట్ ద్వారా వాటిని పరీక్షించే అవకాశం ఉండాలి. ఈ రక్షణలు ఉంటే సాంకేతిక వ్యవస్థపై ఆరోపణలు వచ్చినా ఆధారాలతో పరిశీలించవచ్చు. లేకపోతే ప్రతి సాంకేతిక లోపం రాజకీయ అనుమానానికి కారణమవుతుంది. అందుకే డిజిటల్ ఎన్నికల సంస్కరణలో పారదర్శకతను సాంకేతిక భద్రతతో సమానంగా చూడాల్సి ఉంటుంది.

### • సీఈసీ తొలగింపు అంత సులభం కాదు

సీఈసీని వెంటనే తొలగించాలన్న రాజకీయ డిమాండ్లు వినిపిస్తున్నా, రాజ్యాంగం ఆ పదవికి ప్రత్యేక రక్షణ కల్పిస్తుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల పర్యవేక్షణ, దిశానిర్దేశం, నియంత్రణ ఎన్నికల సంఘం పరిధిలో ఉంటాయి. ఆర్టికల్ 324(5) ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానంలోనే తొలగించాలి. అంటే నిరూపిత అధికార దుర్వినియోగం, లేదా అసమర్థత వంటి రాజ్యాంగబద్ధ కారణాల ఆధారంగా పార్లమెంటరీ ప్రక్రియను అనుసరించాలి. లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ అవసరమైన ప్రత్యేక మెజారిటీతో తొలగింపు తీర్మానం ఆమోదం పొందిన తరువాతే రాష్ట్రపతి తొలగింపు ఉత్తర్వు జారీ చేయగలరు. ఈ ప్రక్రియ సాధారణ పరిపాలనా ఉత్తర్వుతో పూర్తయ్యేది కాదు. ఇతర ఎన్నికల కమిషనర్లకు రక్షణ విధానం వేరు. వారు పదవి నుంచి తొలగించబడేందుకు సీఈసీ సిఫార్సు అవసరం. ఇదే సమయంలో సీఈసీ నియామక విధానం కూడా వివాదానికి కేంద్రంగా ఉంది. 2023లో సుప్రీంకోర్టు అనూప్ బరన్‌వాల్ తీర్పులో పార్లమెంట్ చట్టం చేసే వరకు ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నేత, సీజేఐతో కూడిన కమిటీ నియామకాలకు సిఫార్సు చేయాలని తాత్కాలిక వ్యవస్థను నిర్దేశించింది. తరువాత పార్లమెంట్ 2023లో కొత్త చట్టం చేసింది. ఆ చట్టం ప్రకారం ఎంపిక కమిటీలో ప్రధాని, లోక్‌సభ ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. సీజేఐ స్థానంలో కేంద్ర మంత్రి ఉండటంపై రాజ్యాంగపరమైన సవాళ్లు సుప్రీంకోర్టులో కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 23న ఈ చట్టాన్ని సవాలు చేసిన కేసులను రాజ్యాంగ ధర్మాసనానికి పంపాలా వద్దా అన్న అంశంలో ఇద్దరు న్యాయమూర్తుల మధ్య విభేదం కూడా నమోదైంది. కాబట్టి వివాదం ఒక్క వ్యక్తి తొలగింపుతో ముగిసే విషయం కాదు. ఎన్నికల సంఘం స్వతంత్రత, నియామక విధానం, రాజ్యాంగ రక్షణలపై పెద్ద చర్చకు దారి తీస్తోంది. సీఈసీపై ఆరోపణలు ఎంత తీవ్రమైనవిగా రాజకీయ వర్గాలు చెప్పినా, పదవి నుంచి తొలగించే రాజ్యాంగ ప్రక్రియకు అడ్డుకట్టలు ఉన్నాయి. పార్లమెంట్‌లో అవసరమైన మెజారిటీ, అధికార దుర్వినియోగం, అసమర్థతపై ఆధారాలు, నిర్ణీత విచారణ ప్రక్రియ వంటి దశలు తప్పనిసరి. కాబట్టి నిరసనల ద్వారా పదవి ఖాళీ చేయడం సాధ్యం కాదు. ఇదే సమయంలో సీఈసీపై వచ్చిన ఆరోపణలను పరిశీలించడానికి పార్లమెంటరీ మార్గాలు, న్యాయపరమైన మార్గాలు, ప్రజా చర్చలు కొనసాగవచ్చు. తొలగింపు తీర్మానం విజయవంతం కావాలంటే రాజకీయ ఆరోపణలకంటే నిర్ధారించగల ఆధారాలే ముఖ్యమవుతాయి. అందుకే వివాదం న్యాయపరమైన ప్రమాణాల పరీక్షగా కూడా మారుతోంది.

### • కేంద్రం వ్యూహం.. రాజకీయ పోరాటం నుంచి న్యాయపోరాటం

సీఈసీపై ప్రతిపక్ష డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందున్న ప్రధాన అంశం సంస్థాగత ఆరోపణలకు ఎలా స్పందించాలన్నదే. ఇప్పటివరకు ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా జరిగాయని, అంతర్గత అభిప్రాయ భేదాలు సాధారణ నిర్ణయ ప్రక్రియలో భాగమేనన్న వాదన వినిపిస్తోంది. బీజేపీకి రాజకీయంగా మరో సవాలు ఉంది. సీఈసీపై విమర్శలను పార్టీపై నేరుగా మోపుతున్న ఆరోపణలకు సమాధానం ఇవ్వడంతో పాటు, ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ స్వతంత్ర సంస్థ అన్న విషయాన్ని ముందుకు తేవాల్సి ఉంటుంది. అదే సమయంలో ప్రతిపక్షం మాత్రం ఎన్నికల సంఘం విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతూ... పార్లమెంటరీ చర్యలు, న్యాయపరమైన జోక్యం కోరుతోంది. ఇక్కడ కీలకమైనది ఆరోపణలకు రాజకీయ ప్రతిస్పందన మాత్రమే కాదు. పత్రాలతో కూడిన సమాధానం. ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు, ఎవరు ఆమోదించారు, ఏ చట్టం ఆధారంగా తీసుకున్నారు, సాఫ్ట్‌వేర్‌లో ఎవరు మార్పులు చేశారు, తొలగించిన పేర్లకు ఏ అప్పీల్ మార్గం ఉంది అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు వస్తే వివాదం వాస్తవాల ఆధారంగా ముందుకు సాగుతుంది. బీజేపీ ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందో రాజకీయ ప్రకటనలకంటే పార్లమెంట్, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం ముందున్న చర్యల ద్వారా స్పష్టమవుతుంది. ఒకవైపు సీఈసీకి రాజ్యాంగ రక్షణ ఉంది. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థపై నమ్మకం నిలబెట్టే బాధ్యత కూడా ఉంది. అందువల్ల వివాదంలో ఏ పార్టీకి రాజకీయంగా లాభం, నష్టం అన్న దానికంటే, ఎన్నికల సంఘం నిర్ణయాలు పారదర్శకంగా ఉన్నాయా, వాటికి చట్టపరమైన ఆధారం ఉందా అన్నదే ప్రధాన పరీక్షగా నిలుస్తోంది. రాజకీయ ఆరోపణలను న్యాయపరమైన నిర్ధారణలుగా పరిగణించకుండా, అధికారిక రికార్డులు, కోర్టు ఆదేశాలు, చట్టపరమైన ప్రక్రియ ఆధారంగా విషయాన్ని పరిశీలించాల్సి ఉంటుంది. బీజేపీపై ప్రత్యక్షంగా ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేస్తోందన్న ఆరోపణలు ప్రతిపక్షం చేస్తోంది. బీజేపీ వాటిని రాజకీయ [illegible]. అయితే సంస్థాగత విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్నలకు రాజకీయ ప్రత్యుత్తరం ఒక్కటే సరిపోదు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లు, కమిషన్ సమావేశాల రికార్డులు, సాఫ్ట్‌వేర్ మార్పుల అనుమతులు, ఓటర్ల తొలగింపుపై అప్పీల్ గణాంకాలు వంటి అంశాలపై స్పష్టత ఇవ్వడం ద్వారా సందేహాలను తగ్గించవచ్చు. అధికారపక్షం కూడా ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటం తనకే దీర్ఘకాలికంగా ఉపయోగపడే సంస్థాగత ప్రయోజనం అని చూపించాల్సి ఉంటుంది. ఎందుకంటే నేడు అధికారపక్షానికి అనుకూలంగా కనిపించే వ్యవస్థ రేపు వేరే రాజకీయ పరిస్థితిలో అదే పార్టీకి వ్యతిరేకంగా పనిచేయవచ్చు. కాబట్టి సంస్థల బలమే అన్ని పార్టీలకు దీర్ఘకాలిక రక్షణ.

### • ప్రక్షాళన సాధ్యమేనా.. ప్రజా విశ్వాసమే అసలు పరీక్ష

దేశ ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేయడం సాధ్యమేనా అన్న ప్రశ్నకు సమాధానం ఒక్క సీఈసీ మార్పులో లేదు. నియామక విధానం, కమిషన్‌లో సామూహిక నిర్ణయ ప్రక్రియ, ఓటరు జాబితా నిర్వహణ, డిజిటల్ వ్యవస్థల భద్రత, స్థానిక అధికారుల స్వాతంత్ర్యం, అప్పీల్ వ్యవస్థ, పారదర్శక ఆడిట్ వంటి అనేక అంశాలను ఒకేసారి బలోపేతం చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘంలోని ఒక సభ్యుడు మరొక సభ్యుడిపై ఆధిపత్యం చెలాయిస్తున్నారన్న భావన ఏర్పడకుండా స్పష్టమైన పని విభజన, నిర్ణయాల లిఖితపూర్వక నమోదు అవసరం. సాఫ్ట్‌వేర్ ఆధారిత ఎన్నికల నిర్వహణ పెరుగుతున్న కాలంలో ప్రతి మార్పుకు సమయ ముద్ర, అధికారి గుర్తింపు, కారణం, అనుమతి వంటి వివరాలు భద్రపరచడం తప్పనిసరి కావాలి. ఓటరు పేరు తొలగింపుకు ముందు నోటీసు, స్పందించే అవకాశం, పునఃపరిశీలన, అప్పీల్ వంటి హక్కులు సులభంగా అందుబాటులో ఉండాలి. సీఈసీ పార్టీ అధికార ప్రతినిధిలా పనిచేస్తున్నారన్న విమర్శలు రాజకీయంగా ఎంత తీవ్రంగా వినిపించినా, వాటి నిజానిజాలను స్వతంత్ర ఆధారాలతోనే నిర్ధారించాలి. ఎన్నికల సంఘం నిజంగా స్వతంత్రంగా పనిచేస్తుందా అన్న ప్రశ్నకు సమాధానం మాటల్లో కాదు, ప్రక్రియలో కనిపించాలి. సుప్రీంకోర్టు సుమోటోగా జోక్యం చేసుకుంటుందా, లేఖలో కోరిన స్వతంత్ర దర్యాప్తు జరుగుతుందా, పార్లమెంట్‌లో సీఈసీ తొలగింపు చర్యకు అవసరమైన ఆధారాలు సమర్పిస్తారా అన్నది రాబోయే దశను నిర్ణయిస్తుంది. చివరికి ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకం నిలవాలంటే అధికార పార్టీకి అనుకూలం, ప్రతిపక్షానికి అనుకూలం అనే కొలమానం కాకుండా ఒకే చట్టం, ఒకే విధానం, ఒకే పారదర్శక ప్రమాణం అందరికీ వర్తించాలి. ఓటు హక్కు రక్షణ కేవలం ఎన్నికల సంఘం బాధ్యత కాదు... పార్లమెంట్, న్యాయవ్యవస్థ, రాజకీయ పార్టీలు, పౌర సమాజం, ప్రతి ఓటరు కలిసి కాపాడాల్సిన ప్రజాస్వామ్య బాధ్యత. ఈ వివాదం అందుకు ఒక పెద్ద పరీక్షగా మారింది. ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలంటే కేవలం ఆరోపణలకు ప్రతిస్పందించడం సరిపోదు. నియామక కమిటీపై విస్తృత సమ్మతి, కమిషన్ అంతర్గత నిర్ణయాల పారదర్శకత, ఓటరు జాబితా మార్పులపై ప్రజలకు సులభమైన సమాచారం, డిజిటల్ వ్యవస్థలకు స్వతంత్ర ఆడిట్, అధికారుల బాధ్యత నిర్ధారణ వంటి సంస్కరణలు అవసరం. ప్రతి ఓటరుకు తన పేరు జాబితాలో ఉందో లేదో తెలుసుకునే సులభమైన మార్గం ఉండాలి. పేరు తొలగితే కారణం తెలుసుకునే అవకాశం, నిర్ణీత గడువులో అప్పీల్ చేసే హక్కు ఉండాలి. ఎన్నికల సమయంలోనే కాకుండా ఎన్నికల మధ్య కాలంలో కూడా ఈ వ్యవస్థపై ప్రజా పర్యవేక్షణ కొనసాగాలి. అప్పుడే ఎన్నికల సంఘంపై విమర్శలు వచ్చినప్పుడు వాటిని రాజకీయ నినాదాలుగా కాకుండా పరీక్షించగల సంస్థాగత ప్రశ్నలుగా చూడగలుగుతాం. దేశ ప్రజాస్వామ్యానికి తుది రక్షణ ఓటరు [illegible].



# పీఠం పవిత్రతకు పీటముడి

## మఠంలో ఆరని చిచ్చు.. భక్తుల్లో అంతులేని ప్రశ్నలు

కడప జిల్లా కందిమల్లాయపల్లెలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం పేరు వినగానే కోట్లాది మంది భక్తుల మనసుల్లో భక్తి, విశ్వాసం, కాలజ్ఞానం, ఆధ్యాత్మికత గుర్తుకొస్తాయి. కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి కొలువైన ఈ పవిత్ర పీఠం ఎన్నో తరాలుగా భక్తులకు ఆధ్యాత్మిక ఆధారంగా నిలుస్తోంది. అలాంటి పీఠం చుట్టూ కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాలు మాత్రం భక్తుల్లో ఆందోళన పెంచుతున్నాయి. పీఠాధిపత్యంపై కుటుంబ విభేదాలు, మఠ నిర్వహణపై ప్రశ్నలు, ఆధిపత్యం కోసం వర్గపోరు, నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు, పోలీస్‌స్టేషన్ల వరకు వెళ్లిన ఫిర్యాదులు, కోర్టుల వరకు చేరిన వివాదాలు వరుసగా తెరపైకి వచ్చాయి. ఒక దశలో పీఠాధిపతి ఎవరు అన్న ప్రశ్న ప్రధానంగా ఉండగా, ఇప్పుడు మేనేజర్ పోస్టు ఎవరి చేతిలో ఉండాలి, ఫిట్ పర్సన్ బాధ్యతలు ఎవరు చేపట్టాలి అన్న అంశాలు కూడా చర్చకు వస్తున్నాయి. దీంతో మఠం అసలు లక్ష్యం వెనుకబడుతోందన్న భావన భక్తుల్లో వ్యక్తమవుతోంది. 2021లో పీఠాధిపతి వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి శివైక్యం అనంతరం వారసత్వ వివాదం తలెత్తింది. దేవాదాయశాఖ జోక్యం చేసుకుని మఠ పరిపాలనకు ఫిట్ పర్సన్‌ను నియమించింది. హైకోర్టు రికార్డుల్లో 2021 జూన్‌లో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను ఫిట్ పర్సన్‌గా నియమించిన విషయం నమోదైంది. ఆ తర్వాత కూడా వివాదాలు పూర్తిగా ముగియలేదు. 2026 జనవరిలో వెంకటాద్రిస్వామిని 12వ తాత్కాలిక పీఠాధిపతిగా నియమించినట్లు ఉత్తర్వులు వెలువడి, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. అయినా పీఠాధిపతి నియామకంతోనే మఠానికి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు భావించలేని పరిస్థితి ఉంది. పీఠంపై ఎవరు కూర్చోవాలి అన్న ప్రశ్నకు సమాధానం దొరికినా, పీఠం కింద పరిపాలన ఎలా సాగాలి అన్న ప్రశ్న ఇంకా మిగిలే ఉంది. ఇదే ఇప్పుడు బ్రహ్మంగారి మఠం ఎదుర్కొంటున్న అసలు పరీక్ష.

### మేనేజర్ కుర్చీ కంటే మఠమే పెద్దది

మఠం సేవా కేంద్రంగా ఉండాల్సిన చోట ఆధిపత్య పోరు ఎందుకు అన్న ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తోంది. కుటుంబ విభేదాలు, వర్గపోరు, మేనేజర్ పదవి కోసం పోటీ, ఫిట్ పర్సన్ బాధ్యతల కోసం ప్రయత్నాలు వంటి పరిణామాలు ఒకే సమస్యను చూపిస్తున్నాయి. వ్యక్తులు మారుతున్నా, వ్యవస్థలోని బలహీనత మాత్రం అలాగే ఉంటోంది. అందుకే పరిష్కారం మరో వ్యక్తిని తీసుకురావడంలో కాదు. వ్యక్తుల కంటే వ్యవస్థ పెద్దదిగా ఉండే పరిపాలనా నిర్మాణం అవసరం. పీఠాధిపత్యానికి సంబంధించిన ధార్మిక, చట్టపరమైన వ్యవహారాలు తమ మార్గంలో సాగాలి. అదే సమయంలో మఠ ఆస్తులు, ఆదాయ వ్యయాలు, ఉద్యోగుల నిర్వహణ, అభివృద్ధి పనులు, ప్రభుత్వ నిధులు, భక్తుల సౌకర్యాలు మాత్రం వ్యక్తిగత ఆధిపత్యాలకు అతీతంగా ఉండాలి. మేనేజర్ కుర్చీ ఎవరి చేతిలో ఉండాలి అన్న పోటీ కంటే, ఆ కుర్చీలో కూర్చున్న వ్యక్తి ఏ నిబంధనల ప్రకారం పనిచేయాలి అన్నది ముఖ్యం కావాలి. మఠం నిర్వహణలో బాధ్యతలు, అధికార పరిధులు, నిర్ణయ ప్రక్రియలు స్పష్టంగా ఉండాలి. కుటుంబం వేరు, పీఠం వేరు, పరిపాలన వేరు అనే గీత స్పష్టంగా కనిపించాలి. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఉంటే అవి చట్టపరమైన మార్గాల్లో పరిష్కారం కావాలి. పీఠాధిపత్యంపై వివాదం ఉంటే ధార్మిక, న్యాయపరమైన ప్రక్రియలు తేల్చాలి. కానీ ఆ వివాదాల ప్రభావం మఠ రోజువారీ పరిపాలనపై పడకూడదు. ఒక కుటుంబ గొడవ కారణంగా భక్తుల సౌకర్యాలు నిలిచిపోకూడదు. ఒక వర్గం మరో వర్గంపై పైచేయి సాధించేందుకు మఠ పరిపాలనను ఉపయోగించకూడదు. ఎవరి మాట చెల్లాలి అన్న ప్రశ్న స్థానంలో ఏ నిబంధన ప్రకారం నిర్ణయం తీసుకున్నారు అన్న ప్రశ్న రావాలి. అదే పరిపాలనా సంస్కరణకు మొదటి అడుగు.

### రూ.130 కోట్ల ప్రసాద్ పథకంతో కొత్తగా ప్రతిపాదనలు

### వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు రంగంలోకి ఎమ్మెల్యే పుట్టా

### పాలన నియంత్రణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారికి పగ్గాలు..?

#### పీఠాధిపత్యానికి అనుమానాలకు తావులేని వ్యవస్థ కావాలి

పీఠాధిపత్య వ్యవహారం సాధారణ రాజకీయ ఎన్నికల తరహా అంశం కాదు. అది ధార్మిక సంప్రదాయం, వారసత్వం, చట్టపరమైన ప్రక్రియలకు సంబంధించిన సున్నితమైన విషయం. అయితే ఏ విధానం అనుసరించినా పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఉండదు. పీఠాధిపత్యానికి సంబంధించిన ప్రక్రియపై ప్రశ్నలు తలెత్తితే వాటికి ఆధారాలతో సమాధానాలు ఉండాలి. శిష్యులు ఎవరు? వారి శిష్యరికానికి ఆధారం ఏమిటి? మఠ రికార్డుల్లో వారి పేర్లు ఎప్పటి నుంచి ఉన్నాయి? అర్హతను నిర్ణయించే నిబంధనలు ఏమిటి? ఆ ప్రక్రియను ఎవరు పర్యవేక్షించారు? వంటి ప్రశ్నలకు స్పష్టమైన పత్రాలు ఉండాలి. వ్యక్తిగత ఆధార్ వివరాలను బయటపెట్టాల్సిన అవసరం లేదు. కానీ అర్హతను స్వతంత్రంగా పరిశీలించే వ్యవస్థ మాత్రం ఉండాలి. ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగితే దానికి సంబంధించిన రికార్డులే బలమైన సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఎవరినైనా ముందుగానే అనుమానించడం పరిష్కారం కాదు. అనుమానాలకు అవకాశం లేకుండా విధానాన్ని రూపొందించడం ముఖ్యం. ఎందుకంటే పీఠాధిపత్యం ఒక వ్యక్తి గెలుపు, ఓటమి అంశంగా చూడకూడదు. అది మఠ సంప్రదాయాన్ని కొనసాగించే బాధ్యత. ప్రక్రియపై సందేహం మిగిలితే నియమితుడైన వ్యక్తిపైనా ప్రశ్నలు వస్తాయి. వ్యతిరేకించిన వర్గాల ఆరోపణలు కూడా కొనసాగుతాయి. చివరికి భక్తుడి మనసులో మాత్రం "అసలు నిజం ఏమిటి?" అన్న ప్రశ్న మిగిలిపోతుంది. అందుకే ధార్మిక అంశాలు తమ నిబంధనల ప్రకారం పరిష్కారం కావాలి. పరిపాలనా అంశాలు మాత్రం స్పష్టమైన ప్రభుత్వ విధానాలు, రికార్డులు, ఆడిట్ వ్యవస్థ ఆధారంగా నడవాలి. పీఠాధిపత్యం చుట్టూ ఉన్న వివాదాన్ని ఎవరి వ్యక్తిగత ప్రభావం నిర్ణయించకుండా, సంప్రదాయం, నిబంధనలు, ఆధారాలు నిర్ణయించే స్థితి రావాలి. పీఠం పవిత్రతకు మొదటి రక్షణ పారదర్శక ప్రక్రియే.

#### నిధులపై లెక్క.. రికార్డులే

#### నిజానికి తుది సాక్ష్యం

మఠ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని ముందుగానే నిజమని ప్రకటించడం ఎంత తప్పో, ఆరోపణలను పూర్తిగా పట్టించుకోకుండా వదిలేయడం కూడా అంతే తప్పు. నిజం తేలాలంటే పత్రాలు పరిశీలించాలి. ఎంత ఆదాయం వచ్చింది? ఎక్కడి నుంచి వచ్చింది? ఏ పనికి ఖర్చు చేశారు? ఎవరు అనుమతించారు? ఎవరు పర్యవేక్షించారు? లెక్కలు ఎక్కడ ఉన్నాయి? ఆడిట్ జరిగిందా? అన్న ప్రశ్నలకు సమాధానాలు కావాలి. ఆరోపణ నిజమైతే బాధ్యత నిర్ణయించాలి. ఆరోపణకు ఆధారం లేకపోతే దానిని స్పష్టంగా కొట్టివేయాలి. రెండింటికీ ఒకే మార్గం ఉంది... స్వతంత్ర పరిశీలన. దేవాదాయశాఖ అధికారుల పాత్రపై ప్రశ్నలు వచ్చినా వ్యక్తులపై ముందుగానే ముద్ర వేయకుండా సంబంధిత ఫైళ్లను పరిశీలించాలి. ఎవరు ఏ నిర్ణయం తీసుకున్నారు? ఏ ఉత్తర్వు ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు? ఎవరిని సంప్రదించారు? ప్రభుత్వానికి ఏ నివేదిక పంపారు? వంటి అంశాలు బయటపడాలి. వ్యక్తులు మాట్లాడితే అది వాదన. రికార్డులు మాట్లాడితే అది వాస్తవం. ఇదే విధానం మఠ పరిపాలనలోనూ ఉండాలి. భూముల విషయంలో రికార్డులు మాట్లాడాలి. నిధుల విషయంలో ఆడిట్ నివేదిక మాట్లాడాలి. ఉద్యోగ నియామకాల్లో నిబంధనలు మాట్లాడాలి. అభివృద్ధి పనుల్లో డీపీఆర్ మాట్లాడాలి. ఫిర్యాదుల విషయంలో విచారణ నివేదిక మాట్లాడాలి. ఇలా ప్రతి అంశానికి ఒక అధికారిక ఆధారం ఉంటే వ్యక్తిగత ఆరోపణలకు ప్రాధాన్యం తగ్గుతుంది. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. కోర్టు వరకు వెళ్లే వివాదాలు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. పారదర్శకత అంటే అందరినీ అనుమానించడం కాదు... ఎవరినీ అనుమానించాల్సిన అవసరం లేకుండా రికార్డులను బలపరచడం. అదే మఠ పరిపాలనకు అవసరమైన మార్పు.

#### సీనియర్ ఐఏఎస్‌తో కొత్త పరిపాలన

ఈ నేపథ్యంలో సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలన్న ఆలోచనకు ప్రాధాన్యం వస్తోంది. అయితే ఇది మరో ఫిట్ పర్సన్‌ను నియమించడం మాత్రమే కాకూడదు. మరో వర్గానికి అనుకూలంగా ఒక అధికారిని కూర్చోబెట్టే చర్యగా కూడా ఉండకూడదు. అసలు ఉద్దేశం మఠ పరిపాలనను వ్యక్తుల ఆధిపత్యం నుంచి వ్యవస్థ ఆధారిత నిర్వహణ వైపు తీసుకెళ్లడం కావాలి. 2021లో అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారి ఫిట్ పర్సన్‌గా వ్యవహరించిన అనుభవం ఉంది. మఠానికి సంబంధించిన చర, స్థిరాస్తుల రికార్డుల అప్పగింత వంటి అంశాలు కూడా అధికారిక చర్యల్లో భాగమయ్యాయి. అయినా తర్వాత వివాదాలు కొనసాగితే, తాత్కాలిక పరిష్కారాల కంటే సంస్థాగత పరిష్కారం అవసరమని స్పష్టమవుతోంది. సీనియర్ ఐఏఎస్ అధికారి పీఠాధిపతిగా వ్యవహరించాల్సిన అవసరం లేదు. ధార్మిక సంప్రదాయంపై తీర్పు చెప్పాల్సిన అవసరం లేదు. పరిపాలనలో తటస్థ కేంద్ర బిందువుగా పనిచేయడమే ఆయన ప్రధాన బాధ్యత కావాలి. ఆస్తుల రికార్డులను క్రమబద్ధీకరించడం, ఆదాయ వ్యయాల్లో పారదర్శకత తీసుకురావడం, ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించడం, అభివృద్ధి పనులకు సమన్వయం కల్పించడం, భక్తుల ఫిర్యాదులకు అధికారిక వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి అంశాల్లో ప్రత్యేక అధికారి పాత్ర ఉండాలి. అంతకంటే ముఖ్యంగా ఈ బాధ్యతకు స్పష్టమైన అధికార పరిధి, కాలపరిమితి, సమీక్షా విధానం ఉండాలి. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు మళ్లీ రాకుండా సంస్థాగత నిర్మాణం చేయాలి. హోదా కోసం కాదు.. జవాబుదారీతనం కోసం. పెత్తనం కోసం కాదు.. పర్యవేక్షణ కోసం. ఎవరి పక్షాన నిలబడటానికి కాదు.. నిబంధనల పక్షాన నిలబడటానికి ఈ వ్యవస్థ ఉండాలి. అప్పుడు మాత్రమే ప్రత్యేక అధికారి నియామకానికి నిజమైన అర్థం వస్తుంది.

#### ప్రసాద్‌తో అభివృద్ధికి కొత్త ద్వారం

బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి ప్రసాద్ పథకం ద్వారా కొత్త అవకాశాలు తెరుచుకుంటున్న అంశం ఇప్పుడు కీలకంగా మారింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ అమలు చేస్తున్న ప్రసాద్ పథకం ద్వారా ఆధ్యాత్మిక, వారసత్వ క్షేత్రాల్లో యాత్రికుల మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర సహాయం అందుతుంది. బ్రహ్మంగారి మఠానికి ఈ పథకం కింద అవకాశం కల్పించాలన్న అంశంపై స్థానిక మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలువురు ఎంపీలతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ద్వారా సమగ్ర ప్రణాళికకు ఆమోదం కోరినట్లు సమాచారం. కేంద్ర అధికారిక వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రసాద్ కింద అమరావతి, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం ప్రాజెక్టులు ఉన్నాయి. వాటి ఆమోదిత వ్యయం వరుసగా రూ.27.77 కోట్లు, రూ.43.08 కోట్లు, రూ.54.04 కోట్లు, రూ.25.33 కోట్లు. మొత్తం రూ.150.22 కోట్లు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారి మఠానికి రూ.130 కోట్ల అభివృద్ధి ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. అయితే ప్రతిపాదన అంటే వెంటనే నిధులు మంజూరైనట్లు కాదు. ప్రతిపాదన, డీపీఆర్, కేంద్ర ఆమోదం, నిధుల విడుదల, పనుల అమలు, పూర్తి.. ఇవి వరుస దశలు. అందుకే మఠానికి ప్రసాద్‌లో స్థానం కోసం ప్రయత్నంతో పాటు పరిపాలనా బలం కూడా అవసరం. ఎంతమంది యాత్రికులు వస్తున్నారు? భవిష్యత్‌లో ఎంతమంది రావచ్చు? పార్కింగ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి? తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత ఎలా ఉండాలి? వసతి సౌకర్యాలు ఎంత అవసరం? సమాచార కేంద్రం ఎలా ఉండాలి? మఠ చరిత్రను డిజిటల్ రూపంలో ఎలా పరిచయం చేయాలి? వంటి అంశాలన్నింటికీ సమాధానాలు ఇచ్చే సమగ్ర డీపీఆర్ అవసరం. రూ.130 కోట్లతో భవనాలు నిర్మించడం మాత్రమే అభివృద్ధి కాదు. ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు భద్రపరచే సమగ్ర వ్యవస్థ నిర్మించడమే అసలు అభివృద్ధి. పరిశోధన కేంద్రం, డిజిటల్ మ్యూజియం, భక్తుల సౌకర్యాలు, పర్యాటక సమాచార వ్యవస్థ, ఆధునిక పారిశుద్ధ్య సదుపాయాలు, రవాణా నిర్వహణ వంటి అంశాలు ఇందులో భాగం కావచ్చు. అయితే ఇవన్నీ నిలబడాలంటే ముందుగా నమ్మదగిన పరిపాలన కావాలి. ప్రసాద్‌లో చోటు కోసం తలుపు తట్టడం ఒక అడుగు అయితే, ఆ స్థాయిలో వచ్చిన అభివృద్ధిని పారదర్శకంగా నిర్వహించే వ్యవస్థ నిర్మించడం అసలు విజయం. అందుకే ఇప్పుడు మఠం ముందున్న ప్రధాన అవసరం వివాదాలకు తాత్కాలిక విరామం కాదు. శాశ్వత పరిపాలనా సంస్కరణ. పీఠం పవిత్రతను కాపాడుతూ, కుటుంబ విభేదాలను వ్యక్తిగత పరిధిలో ఉంచుతూ, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నిధులకు లెక్క చూపిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తూ, ప్రసాద్ వంటి కేంద్ర పథకాల ద్వారా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే వ్యవస్థ రావాలి. అప్పుడు మాత్రమే కందిమల్లాయపల్లెకు చెందిన ఈ పవిత్ర పీఠం వివాదాల నుంచి అభివృద్ధి వైపు ప్రయాణం మొదలుపెడుతుంది. పీఠం కోసం పోరు కాదు.. పీఠం కోసం బాధ్యత కావాలి. వ్యక్తుల ఆధిపత్యం కాదు.. వ్యవస్థకు పగ్గాలు రావాలి. అదే బ్రహ్మంగారి మఠానికి కావాల్సిన కొత్త పరిపాలనా అధ్యాయం.

– కేసానపల్లి. కోటేశ్వరరావు
ఏపీ ఇన్‌పుట్ ఎడిటర్



# కోహ్లీ తుఫాను.. భారత్ ఘన విజయం!

తిరువనంతపురంలో వెస్టిండీస్‌పై భారత్ అదిరిపోయే విజయాన్ని నమోదు చేసింది. 296 పరుగుల లక్ష్యాన్ని కేవలం 41.4 ఓవర్లలోనే ఛేదించి తొలి వన్డేను సొంతం చేసుకుంది. ఈ విజయానికి అసలు హీరో విరాట్ కోహ్లీ. కేవలం 88 బంతుల్లోనే 139 పరుగులతో అజేయ శతకం బాది విండీస్ బౌలర్లను ఉతికేశాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా బ్యాట్‌కు పదును పెట్టి 110 పరుగుల సెంచరీతో చెలరేగాడు. ఇద్దరి విధ్వంసక బ్యాటింగ్‌తో భారత్ లక్ష్యాన్ని అలవోకగా దాటేసింది. రోహిత్ శర్మ 32 పరుగులతో మంచి ఆరంభం ఇచ్చినా భారీ స్కోరుగా మలచలేకపోయాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 295/7 పరుగులు చేసింది. జస్టిన్ గ్రీవ్స్ అద్భుతంగా పోరాడి 101 పరుగుల సెంచరీ సాధించగా, జాన్ క్యాంప్‌బెల్ 62 పరుగులతో కీలక భాగస్వామ్యం అందించాడు. అయితే మధ్య ఓవర్లలో కుల్దీప్ యాదవ్ స్పిన్ మాయాజాలం విండీస్ దూకుడుకు కళ్లెం వేసింది. నాలుగు వికెట్లతో మెరిసిన కుల్దీప్.. భారత్‌కు లక్ష్యాన్ని కట్టడి చేసే అవకాశం ఇచ్చాడు. ఆ తర్వాత కోహ్లీ–గిల్ జోడీ విండీస్ ఆశలను ఛేదించింది. రికార్డులు ఒకవైపు.. సెంచరీలు మరోవైపు.. చివరికి 41.4 ఓవర్లలోనే లక్ష్యం పూర్తి చేసి భారత్ ఘన విజయంతో సిరీస్‌కు శుభారంభం చేసింది!

## కోహ్లీ రికార్డుల మోత
### 15 వేల వన్డే పరుగులు

**సొంత గడ్డపై మరో రికార్డు • 88 బంతుల్లో 139* విరాట్ విధ్వంసం**

తిరువనంతపురం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ బ్యాట్ చరిత్రను తిరగరాసింది. 88 బంతుల్లోనే 139 పరుగులతో అజేయ శతకం బాదిన కోహ్లీ.. ఒకే ఇన్నింగ్స్‌లో రెండు భారీ ప్రపంచ రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముందుగా 15,000 వన్డే పరుగుల మైలురాయిని అత్యంత వేగంగా చేరుకున్న బ్యాటర్‌గా విరాట్ చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత కోసం మ్యాచ్‌కు ముందు అతడికి 59 పరుగులు మాత్రమే అవసరమయ్యాయి. సచిన్ టెండూల్కర్ 377 ఇన్నింగ్స్‌లో 15 వేల వన్డే పరుగులు సాధించగా.. కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లోనే ఆ మార్క్‌ను అందుకోవడం విశేషం. అంతటితో ఆగని విరాట్.. సొంత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా మరో అరుదైన రికార్డును తన పేరుతో లిఖించుకున్నాడు. భారీ షాట్లు, పదునైన డ్రైవ్‌లు, అద్భుతమైన టైమింగ్‌తో వెస్టిండీస్ బౌలర్లపై విరాట్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి శతక భాగస్వామ్యంతో పరుగుల వేటను మరింత వేగవంతం చేసిన కోహ్లీ.. చివరి వరకు క్రీజులో నిలిచి 139 నాటౌట్‌గా మ్యాచ్‌ను ముగించాడు. రికార్డుల వేటలో విరాట్ మరోసారి తనదైన ముద్ర వేస్తూ.. వన్డే క్రికెట్‌లో తన స్థానం ఎంత ప్రత్యేకమో మరోసారి చాటిచెప్పాడు.

## కొత్త కోహ్లీ కనిపించాడు.. గేర్ మార్చాడు!
### 37 ఏళ్ల వయసులో మరో కొత్త అధ్యాయం

37 ఏళ్ల వయసులో, రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత విరాట్ కోహ్లీలో కొత్త కోహ్లీ కనిపించాడు. తిరువనంతపురం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో 88 బంతుల్లో 139 పరుగులతో అజేయంగా నిలిచిన విరాట్.. తన ఆటలో కొత్త గేర్‌ను ప్రపంచానికి చూపించాడు. 296 పరుగుల లక్ష్యఛేదనలో ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన కోహ్లీ.. ఇన్నింగ్స్‌లో ఏకంగా తొమ్మిది సిక్సర్లు, పది ఫోర్లతో విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా 29వ ఓవర్‌లో వరుసగా మూడు ఫోర్లు బాది 15 వేల వన్డే పరుగుల మైలురాయిని దాటాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాదు.. ఇది కోహ్లీ కెరీర్‌లో 55వ వన్డే శతకం. రికార్డులు, మైలురాళ్ల కోసం కాకుండా జట్టు అవసరాలకు తగ్గట్టే ఆడతానని చెప్పిన విరాట్.. ఈసారి తన ఆటలోని మరో కోణాన్ని బయటపెట్టాడు.

## నా లక్ష్యం అదే
### వరల్డ్‌కప్‌తో గుడ్‌బై!
### కప్పే నా కలన్న కోహ్లీ

2027 వన్డే ప్రపంచకప్ తన కెరీర్‌లో చివరి ప్రపంచకప్ కానుందని విరాట్ కోహ్లీ స్పష్టం చేశాడు. దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న ఈ మెగా టోర్నీ తనకు కేవలం మరో ప్రపంచకప్ కాదని.. భారత జెర్సీలో తన ప్రయాణానికి అత్యంత ప్రత్యేకమైన ముగింపు కావాలని కోరుకుంటున్నానని చెప్పాడు. "నా లక్ష్యం ప్రపంచకప్ గెలవడం. దాని కోసం ఏం చేయాల్సి వచ్చినా సిద్ధంగా ఉంటా" అన్న కోహ్లీ మాటల్లో గెలుపుపై ఉన్న పట్టుదల స్పష్టంగా కనిపించింది. 2023లో సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తనలో ఇంకా మిగిలే ఉందని విరాట్ వెల్లడించాడు. ఆ మ్యాచ్‌లో 54 పరుగుల వద్ద ఔటైన క్షణం ఇప్పటికీ తనను వెంటాడుతుందని చెప్పాడు. భారీ స్కోరు చేసి ఉంటే భారత్ మరింత బలమైన స్థితిలో ఉండేదన్న ఆలోచన అప్పటి నుంచి తనలో ఉందన్నాడు. ఆ ఓటమి ఇప్పుడు బాధగా కాకుండా.. 2027లో చివరి అవకాశం కోసం మరింత కష్టపడేలా చేస్తున్న ప్రేరణగా మారింది.

### ఫైనల్లో గెలిపించి వీడ్కోలు.. అదే స్వప్నం

ప్రపంచకప్ ఫైనల్లో లక్ష్యఛేదనకు దిగిన భారత్.. కష్టాల్లో చిక్కుకున్న సమయంలో క్రీజులో నిలబడి మ్యాచ్‌ను గెలిపించే మ్యాచ్ విన్నింగ్, ఫినిషింగ్ నాక్ ఆడటం తన కల అని కోహ్లీ చెప్పాడు. చివరి వరకు పోరాడి జట్టును విజయతీరాలకు చేర్చిన తర్వాత చేతుల్లో ప్రపంచకప్ ట్రోఫీతో భారత క్రికెట్‌కు వీడ్కోలు పలకడం కంటే గొప్ప ముగింపు తనకు మరొకటి ఉండదని అతడి మాటలు చెబుతున్నాయి. పరిస్థితి ఎంత క్లిష్టమైనా జట్టును గెలిపించాలనే పోటీ తత్వం తనలో ఎప్పటికీ తగ్గదని విరాట్ స్పష్టం చేశాడు. 2025 నుంచి వన్డేల్లో మరింత స్వేచ్ఛగా ఆడుతున్నానని, సెట్ అయిన తర్వాత అదనపు పరుగులు రాబట్టేందుకు రిస్క్ తీసుకుంటున్నానని చెప్పాడు. భారీ స్కోర్ల దిశగా జట్టు దూసుకెళ్లేలా తన వంతు పాత్ర పోషించాలనేది తన ఆలోచనగా వివరించాడు. కెరీర్‌కు చివరి ప్రపంచకప్.. ఫైనల్లో గెలిపించే ఇన్నింగ్స్.. చేతిలో ప్రపంచకప్ ట్రోఫీ.. ఆ విజయంతోనే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడం—విరాట్ కోహ్లీ మనసులోని చివరి పెద్ద కల ఇదే!










## నారాయణమ్మ.. ఊర మాస్ దుమ్మురేపుతోంది!

వెంకటేష్ మాస్ జోష్.. డింపుల్ హయాతి అదిరిపోయే స్టెప్పులు.. తమన్ తీన్మార్ బీట్.. రామజోగయ్య శాస్త్రి ఊర మాస్ లిరిక్స్.. వెరసి 'ఆదర్శ కుటుంబం' నుంచి వచ్చిన 'నారాయణమ్మ' సాంగ్ రిలీజ్ అయిన క్షణాల్లోనే సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. తాజాగా వచ్చిన ఫస్ట్ సింగిల్ ఆ హైప్‌ను మరింత పైకి తీసుకెళ్లింది. జానపద ఫ్లేవర్‌కు పక్కా కమర్షియల్ టచ్ జోడించిన ఈ పాటలో ప్రభా బంగారిగల్ల, రామ్ మిరియాల గాత్రం అదిరిపోయింది. ముఖ్యంగా డింపుల్ హయాతి తన గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌తో పాటకు గ్లామర్ మాత్రమే కాదు.. గూస్‌బంప్స్ తెప్పించే ఎనర్జీ కూడా తీసుకొచ్చింది. ఆమెతో పాటు వెంకటేష్, శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్ వేసిన స్టెప్పులు పాటను మరింత కలర్‌ఫుల్‌గా మార్చాయి. బీట్ పడగానే కాలు కదపాలనిపించేలా ఉన్న 'నారాయణమ్మ' ఇప్పుడు ప్లేలిస్టుల్లో దూసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. నారా రోహిత్, పూజిత పొన్నాడ, రావు రమేష్, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. అక్టోబర్ 9న థియేటర్లలోకి రాబోతున్న 'ఆదర్శ కుటుంబం'కు 'నారాయణమ్మ' పక్కా మాస్ బూస్ట్ ఇచ్చేసింది!



## 25 ఏళ్ల జక్కన్న.. రికార్డుల రారాజు

**• తిరుగులేని విజయ పరంపర • ఓటమి ఎరుగని దర్శకుడి దూకుడు**

'స్టూడెంట్ నంబర్ 1'తో రాజమౌళి కథ మొదలైంది.. 'సింహాద్రి'తో దూకుడు పెరిగింది.. 'ఛత్రపతి'తో మాస్ రేంజ్ మారింది.. 'విక్రమార్కుడు'తో స్టైల్ చూపించారు.. 'యమదొంగ'తో ఊహలకు రెక్కలొచ్చాయి.. 'మగధీర'తో తెలుగు సినిమా స్థాయి పెరిగింది.. 'ఈగ'తో ప్రయోగం చేశారు.. 'బాహుబలి'తో భారతీయ సినిమా మార్కెట్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు.. 'ఆర్ఆర్ఆర్'తో ఏకంగా అంతర్జాతీయ వేదికపై జెండా ఎగరేశారు! సినిమా మారింది.. కథ చెప్పే పద్ధతి మారింది.. ప్రేక్షకుల ఊహ మారింది.. కానీ రాజమౌళి జోరు మాత్రం తగ్గలేదు! 2001లో మొదలైన ఈ ప్రయాణం 25 ఏళ్లకు చేరినా.. ప్రతి అడుగులో కొత్త రికార్డు, ప్రతి సినిమాతో కొత్త సంచలనం, ప్రతి విజయంతో మరింత పెద్ద కల కనిపిస్తోంది. ఇప్పుడు 'వారణాసి'తో మరో భారీ ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. 'స్టూడెంట్ నంబర్ 1' నుంచి 'వారణాసి' వరకు.. ఇది ఓ దర్శకుడి ప్రయాణం కాదు.. భారతీయ సినిమా స్థాయిని ఒక్కో మెట్టు పైకి తీసుకెళ్లిన జక్కన్న సినీ ప్రభంజనం!

2001 సెప్టెంబర్ 27న 'స్టూడెంట్ నంబర్ 1'తో మొదలైన రాజమౌళి ప్రయాణం.. 25 ఏళ్ల తర్వాత కూడా అదే జోరుతో కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆయన దర్శకత్వంలో వచ్చిన 12 ఫీచర్ సినిమాలు ఒక్కటీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలవలేదు. 'సింహాద్రి', 'సై', 'ఛత్రపతి', 'విక్రమార్కుడు', 'యమదొంగ', 'మగధీర', 'మర్యాద రామన్న', 'ఈగ' నుంచి 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వరకు ప్రతి అడుగులోనూ విజయమే కనిపించింది.

### రికార్డులు బద్దలు.. మార్కెట్ విస్తరణ

రాజమౌళి ప్రత్యేకత కేవలం హిట్ల సంఖ్యలో లేదు. ప్రతి సినిమాతో తన గత రికార్డునే సవాల్ చేయడం ఆయన స్టైల్. 'మగధీర' అప్పట్లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా నిలిచింది. 'బాహుబలి' సిరీస్‌తో తెలుగు సినిమా మార్కెట్‌ను దేశవ్యాప్తంగా విస్తరించారు. 'బాహుబలి 2' భారతీయ సినిమా బాక్సాఫీస్ చరిత్రలో భారీ మైలురాళ్లు నెలకొల్పింది.

### ఆర్ఆర్ఆర్‌తో ప్రపంచ వేదికపై దుమ్ము

'ఆర్ఆర్ఆర్'తో జక్కన్న ప్రభంజనం మరో స్థాయికి చేరింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ నటించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ గుర్తింపు తెచ్చుకుంది. 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు రావడం భారతీయ సినిమాకు చారిత్రక ఘట్టంగా నిలిచింది. తెలుగు కథ, భారతీయ భావోద్వేగాలను ప్రపంచ ప్రేక్షకులకు చేరువ చేసిన దర్శకుడిగా రాజమౌళి పేరు మరింత బలపడింది.

### ఇప్పుడు వారణాసి.. మరో రికార్డు వేట

ఇప్పటివరకు సాధించిన విజయాలతో ఆగకుండా రాజమౌళి ఇప్పుడు 'వారణాసి'తో మరో భారీ ప్రపంచాన్ని నిర్మిస్తున్నారు. మహేశ్‌బాబు, ప్రియాంక చోప్రా జోనస్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న ఈ చిత్రం టైమ్ ట్రావెల్, అడ్వెంచర్ అంశాలతో తెరకెక్కుతోంది. 25 ఏళ్లలో ఒక్క ఫ్లాప్ కూడా లేని దర్శకుడిగా కొనసాగుతున్న రాజమౌళి.. ప్రతి సినిమాతో భారతీయ సినిమా స్థాయిని మరో మెట్టు ఎక్కిస్తున్న జక్కన్నగా తన రికార్డును మరింత పదునుపెడుతున్నారు.



## ఆన్‌లైన్‌లో ఫ్లాప్..
### థియేటర్లలో మాత్రం హిట్!

ఆన్‌లైన్ రిపోర్టుల్లో ఫ్లాప్ టాక్.. థియేటర్లలో మాత్రం ఫుల్ హంగామా! నాని నటించిన 'ది ప్యారడైజ్' విషయంలో ప్రస్తుతం కనిపిస్తున్న ఆసక్తికరమైన సీన్ ఇదే. సోషల్ మీడియాలో, కొన్ని ఆన్‌లైన్ రివ్యూల్లో సినిమాపై భిన్నమైన స్పందనలు వినిపిస్తున్నా.. నిజాం ఏరియాలో థియేటర్ల గ్రౌండ్ రియాలిటీ మాత్రం మరో కథ చెబుతోందని డిస్ట్రిబ్యూటర్ శశి వెల్లడించారు. ఫస్ట్ డేనే నిజాంలో 8,22,134 అడ్మిషన్లు, దాదాపు 2,970 షోలు నమోదయ్యాయని తెలిపారు. గురువారం నుంచి ఆదివారం వరకు దాదాపు అన్ని స్క్రీన్లు, మల్టీప్లెక్సులు 100 శాతం ఆక్యుపెన్సీతో కళకళలాడాయని చెప్పారు. హైదరాబాద్‌లోని మైత్రీ విమల్, మైత్రీ శివగంగ థియేటర్లు పూర్తిగా సోల్డ్ అవుట్ కాగా.. గోదావరిఖనిలో ఫ్యామిలీ టికెట్ల కోసం కూడా డిమాండ్ కనిపించిందట. మరీ హైలైట్ ఏంటంటే.. ఫస్ట్ డే షోలలో ప్రేక్షకులు, మహిళలు సైతం సీట్ల నుంచి లేచి స్టేజ్ వైపు పరుగెత్తి డ్యాన్స్ చేసిన సందర్భాలు కనిపించాయని శశి తెలిపారు. జైలు సన్నివేశాలు, మాస్ సాంగ్స్ సహా సినిమాలో 12-15 హై మూమెంట్స్ ప్రేక్షకులను ఊపేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆన్‌లైన్ టాక్ ఒకవైపు.. థియేటర్ రెస్పాన్స్ మరోవైపు అన్నట్టుగా 'ది ప్యారడైజ్' బాక్సాఫీస్ బరిలో తనదైన సందడి కొనసాగిస్తోంది.



## ప్రేమలోకి డబ్బు దూరితే అదే కాసు..!

ప్రేమకు డబ్బు తోడైతే కథ ఎలా మారుతుంది? ఆశకు అత్యాశ కలిస్తే బంధం ఎటు వెళ్తుంది? ఈ ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానంగా కనిపిస్తోంది 'కాసు' గ్లింప్స్. శ్రీనందు, ఇందు కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ హైదరాబాద్‌లో నిర్మాత ఏఎం రత్నం సమక్షంలో గ్రాండ్‌గా విడుదలైంది. ఏకే ఆర్ డ్రీమ్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై ఇందు కుమార్, నరేంద్ర కొండ నిర్మిస్తుండగా.. పీఎస్ హర్షవర్ధన్ కథ, దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో సినిమా విడుదల కానుంది. గ్లింప్స్‌లో హీరోగా శ్రీనందు కాన్ఫిడెంట్, ఫియర్‌లెస్ లుక్‌లో ఆకట్టుకోగా.. ఇందు కుమార్ పాత్ర క్వీన్ అటిట్యూడ్‌తో దుమ్మురేపింది. ముఖ్యంగా "A Monster Made of Gold" అనే హుక్ సినిమాపై క్యూరియాసిటీని అమాంతం పెంచేసింది. ప్రేమ, ఆశ, మోజు, మోసం, మానసిక సంఘర్షణల మధ్య డబ్బు ఎలా రాక్షసంగా మారుతుందో చూపించే కథగా 'కాసు' కనిపిస్తోంది. శ్యామ్ కే. నాయుడు కెమెరా పనితనం ప్రతి ఫ్రేమ్‌కు రిచ్‌నెస్ తీసుకురాగా.. ప్రశాంత్ ఆర్. విహారి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు మరింత పవర్ ఇచ్చింది. ప్రేమకథలో డబ్బు ఎంటర్ అయితే.. ఆట ఎలా మారుతుందో చూపించేందుకు 'కాసు' రెడీ అవుతోంది!

This newspaper is Owned and Published by GUNDEBOINA VENKANNA from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108.
Editor: GUNDEBOINA VENKANNA and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010.
PRGI REGD No.: TGBIL/26/A6717. www.rajyasamskarana.com.